www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

బుధవారం 16- 7 - 2025 | సంపుటి : 21 | సంచిక : 301 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

భూమిపైకి సురక్షితంగా
## శుభాంశు శుక్లా..
### సీఎం చంద్రబాబు అభినందనలు

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష కేంద్రం నుంచి మంగళవారం క్షేమంగా



భూమిని చేరుకున్నారు. భూమిపైకి తిరిగి క్షేమంగా వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, పునఃస్వాగతం.. యాక్సియం-4తో మొదటి భారతీయ వ్యోమగామిగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మీ చారిత్రాత్మక ప్రయాణం మానవ సామర్థ్యం, ఆవిష్కరణ , ప్రపంచ సహకారానికి గర్వకారణమని సీఎం చంద్రబాబు తెలిపారు. మీ లక్ష్యం లెక్కలేనన్ని యువ మనస్సులను పెద్ద కలలు కనడానికి , నక్షత్రాలను చేరుకోవడానికి ప్రేరేపించింది. మీరు, మొత్తం సిబ్బంది సురక్షితంగా కోలుకోవాలని మరియు మీ భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ విజయం సాధించాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా తెలిపారు.

TV3 CHANNEL

మాజీ సీఎం పిటిషన్‌పై
## ముగిసిన వాదనలు
### తీర్పు రిజర్వ్



హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (NCLT)లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై వాదనలు ముగిశాయి. దీనిపై (NCLT) తీర్పును రిజర్వ్ చేసింది. సరస్వతీ పవన్ కంపెనీ షేర్లను తల్లి విజయమ్మ, సోదరి షర్మిల అక్రమంగా బదలాయించుకున్నారని, వాటిని రద్దు చేయాలని వైఎస్ జగన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. కాగా ముందస్తు ఒప్పందం మేరకే బదలాయింపు జరిగిందని వైఎస్ షర్మిల, విజయమ్మ తరఫు లాయర్ వాదించారు. ఈ క్రమంలో ఇవాళ(మంగళవారం) వాదనలు ముగించిన ఎన్‌సీఎల్‌టీ తీర్పును రిజర్వ్ చేసింది.

నదుల అనుసంధానానికి
## ఆద్యులు కెఎల్ రావు
### ఆయన మార్గాన్ని అనుసరిస్తున్న చంద్రబాబు కెఎల్ రావు జయంతిలో మంత్రి నిమ్మల



విజయవాడ,(నినాదం): ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు.కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడ్డ బస్సు
### 8మంది మృత్యువాత



ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది.. టూరిస్ట్ వాహనం అదుపుతప్పి లోయలో పడటంతో 8 మంది మృతి చెందారు. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్ లోని పిథోరాగఢ్ మూవాని ప్రాంతంలో జరిగింది ప్రమాదం.పిథోరాగఢ్ లో యాత్రికులను తీసుకుళ్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.లోయలో పడ్డ మృతదేహాలను వెలికితీసి.. క్షతగాత్రులను రక్షించేందుకు శ్రమిస్తున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 13 మంది ప్రయాణికులతో వెళ్తున్న టూరిస్ట్ వాహనం మున్సియారి నుండి బోక్తా గ్రామానికి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. భండారి గ్రామ వంతెన సమీపంలో రోడ్డు పక్కన ఉన్న లోయలోకి పడిపోయింది వాహనం. గమ్యస్థానానికి కేవలం 25 అడుగులు దూరంలోనే ప్రమాదం జరిగింది.వాహనంలో ఉన్నవారంతా బొక్తా గ్రామానికి చెందినవారని తెలుస్తోంది.

– నైనిటాల్,(నినాదం)

## మిథున్ రెడ్డికి షాక్
### ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ



అమరావతి,(నినాదం): మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఐడీ తెలిపింది. తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్ పై కీలక నిర్ణయం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు..

నిందితులకు రిమాండ్
## పొడిగింపు





అమరావతి,(నినాదం): ఏపీ లిక్కర్ స్కామ్ కేసు లో నిందితులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో 11 మంది నిందితుల జ్యుడీషియల్ రిమాండ్ ముగియనుండటంతో.. వారిని సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ గడువును పెంచాలని కోరారు. సిట్ అభ్యర్థనతో ఏకీభవించిన కోర్టు 11 మంది నిందితుల రిమాండ్ ను ఈ నెల 23 వరకూ పొడిగించింది. రాజ్ కెసిరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ, బూనేటి చాణక్య, సజ్జల శ్రీధర్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి పీఏ, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డిలు ఈ స్కామ్ లో నిందితులుగా ఉన్నారు.

పర్యాటకంగా పోలవరం,
## కొల్లేరు అభివృద్ధి:
### మంత్రి నాదెండ్ల మనోహర్



**ఏలూరు,(నినాదం):** ఏలూరు జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయని, మౌలిక వసతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పోలవరం, కొల్లేరును పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందన్నారు. జిల్లాల్లో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## తెలంగాణకు అన్యాయం జరగదు
### బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి కేంద్ర హోంమంత్రి బండి సంజయ్



02

**కరీంనగర్,(నినాదం):** తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు.

భారత్‌లో అడుగుపెట్టిన
## టెస్లా
ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్



06

కేరళ నర్స్ నిమిషకు
## భారీ ఊరట
యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా



యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది.

02

పల్నాడు జిల్లాలో దారుణం..
## కుమారుడిని చంపి..
కాలువలో పూడ్చేసిన తండ్రి

పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఎర్రబాలెంలో దారుణం చోటుచేసుకుంది. తండ్రి తన కుమారుడిని చంపి కాలువలో పూడ్చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.




02

కాళేశ్వరం కుంభకోణంలో
## మరో వికెట్
విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్ ఏసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు



# ఉద్యోగాల కల్పనే లక్ష్యం..
### ఇప్పటివరకు 95 సంస్థలు పెట్టుబడులతో ముందుకు..




ఉండవల్లిలో మంత్రి లోకేష్ సమీక్ష
యువతకు 35 వేల ఉద్యోగాలు ..
## మంత్రి నారా లోకేష్

అమరావతి,(నినాదం): ఏపీలో ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసిసి), డాటా సెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని అన్నారు. ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిష్టాత్మక సంస్థలైన టిసిఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటీవల తమ బెంగళూరు పర్యటనలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసిసి)ల ఏర్పాటుకు ఎఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35 వేల ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు.ఎంఓయూలు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ తరుణంలో రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్ ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలోనే ప్రారంభించ నున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు.

దేశానికి గేమ్ ఛేంజర్‌గా
## పివి ఆర్థిక సంస్కరణలు
### దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు భారత్ గతిని మార్చాయి
బహుహభాషా వేత్తయే కాకుండా గొప్పరాజనీతిజ్ఞుడు
పివి కృషితోనే దేశంలో ఐటి విప్లవం సాధ్యమయ్యింది
పివి ఆర్థిక విధానాలపై చంద్రబాబు ప్రశంసలు

05



మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ప్రధానిఅయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి.

– న్యూఢిల్లీ, (నినాదం)

ఢిల్లీ పర్యటనలో
## బిజీగా చంద్రబాబు
హోంమంత్రి అమిత్‌షాతో భేటీ
రాష్ట్ర సమస్యలపై ఇరునేతల చర్చ
అశోక్‌గజపతికి గవర్నర్ ఇవ్వడంపై కృతజ్ఞతలు



02

ఎలాంటి ఆంక్షలనైనా
## ఎదుర్కొంటాం..
ట్రంప్ హెచ్చరికలపై రష్యా ధీమా!



02



బల్క్ డ్రగ్స్ రాజధానిగా
## భాగ్యనగరం
### 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సీఎం శంకుస్థాపన చేశారు.



దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుం దని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు

– హైదరాబాద్, (నినాదం)

02

## భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

### జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం

**పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ**

**అమరావతి,(నినాదం):** భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది.. హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కళ్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది. హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కళ్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కళ్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..

## తెలంగాణకు అన్యాయం జరగదు

**బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి: కేంద్ర హోంమంత్రి బండి సంజయ్**

**కరీంనగర్,(నినాదం):** తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిల్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## శ్రీశైలం గేట్లు మూసివేత



**శ్రీశైలం,(నినాదం):** ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలా మారి పోయాయి. ఈ క్రమంలో జూరాల, శ్రీశైలం జలాశయం గేట్లను ఎత్తిన అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారు. అయితే ప్రస్తుతం వరద ఉధృతి పూర్తిగా తగ్గిపోవడంతో అప్రమత్తమైన అధికారులు ఈ రోజు ఉదయం శ్రీశైలం గేట్లను మూసివేశారు. ఈ నెల 8న సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు గంగా హారతి చేసిన తర్వాత అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే ఈ నెల 12 వరద ఉధృతి తగ్గడంతో మూడు గేట్లను మూసేసిన అధికారులు కేవలం ఒక్క గేటును తెరిచి ఉంచి నీటిని వదిలారు. అయితే ఈ రోజు తెల్లవారుజామున ఎగువ నుంచి వరద ఉధృతి పూర్తిగా తగ్గిపోవడంతో అధికారులు ఒక్క గేటును కూడా మూసివేశారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి కొనసాగుతుంది.

## ఆయన సేవలు మరువలేనివి: సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ,(నినాదం):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ(మంగళవారం) ఢిల్లీ పర్యటనలో భాగంగా ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఢిల్లీలో నిర్వహించిన పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో 'ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో పీవీ నరసింహారావు పాత్ర ఎంతో ఉందన్నారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్ర మంత్రి, సీఎంగా సేవలందించారని తెలిపారు. దేశానికి పీవీ చేసిన సేవ మరువలేనిది. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయన్నారు. ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ అని సీఎం అన్నారు. ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు పొందుతున్నాం. పీవీ నరసింహారావు తీసుకున్న చర్యలతోనే ఐటీ విప్లవం వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు.


## హిందీ భాషపై మంత్రి లోకేష్ కామెంట్స్



**అమరావతి,(నినాదం):**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల హిందీ భాష పై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఏపీ విద్యా,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హిందీ భాషపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. హిందీని జాతీయ భాషగా పేర్కొన్నారు. అయితే యాంకర్ హిందీ జాతీయ భాష కాదు అని చెప్పగా.. మనం హిందీ ఎందుకు నేర్చుకోకూడదు? జాతీయ భాషగా హిందీని ఎందుకు ముందుకు తీసుకెళ్లకూడదు? అని మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. ఇంగ్లీష్ లాగే హిందీ కూడా లింక్ లాంగ్వేజ్ అన్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ హిందీ భాష పెద్దమ్మ అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే.. ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ హిందీ భాష పై చేసిన వ్యాఖ్యల పై సామాజిక మాధ్యమా ల్లో చర్చనీయాంశంగా మారింది.

## భూమిపైకి సురక్షితంగా శుభాంశు శుక్లా..

### సీఎం చంద్రబాబు అభినందనలు



**అమరావతి,(నినాదం):**భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ(మంగళవారం) క్షేమంగా భూమిని చేరుకున్నారు. భూమిపైకి తిరిగి క్షేమంగా వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, పునఃస్వాగతం.. యాక్సియం-4తో మొదటి భారతీయ వ్యోమగామిగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మీ చారిత్రాత్మక ప్రయాణం మానవ సామర్థ్యం, ఆవిష్కరణ మరియు ప్రపంచ సహకారానికి గర్వకారణమని సీఎం చంద్రబాబు తెలిపారు. మీ లక్ష్యం లెక్కలేనన్ని యువ మనస్సులను పెద్ద కలలు కనడానికి మరియు నక్షత్రాలను చేరుకోవడానికి ప్రేరేపించింది. మీరు, మొత్తం సిబ్బంది సురక్షితంగా కోలుకోవాలని మరియు మీ భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ విజయం సాధించాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా తెలిపారు.

## బల్క్‌డ్రగ్స్ రాజధానిగా భాగ్యనగరం

వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అంతక ుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

**హైదరాబాద్,జూలై15(నినాదం):** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఏసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఏసిబి అధికారులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఏసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్ రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు- ఏసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఏసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు- పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఏసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఏసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

## చేపల వేటలో శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,జూలై15(నినాదం):** బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన , ప్రాక్టికల్‌తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరం పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశం ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదసూరి లేదా -టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

## కుమారుడిని చంపి కాలువలో పూడ్చేసిన తండ్రి



అచ్చంపేట: పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఎర్రబాలెంలో దారుణం చోటుచేసుకుంది. తండ్రి తన కుమారుడిని చంపి కాలువలో పూడ్చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వర్లు నాయక్ తన కుటుంబసభ్యులతో కలిసి మూడునెలల క్రితం ఎర్రబాలెం వచ్చాడు. గొర్రెలు, మేకలు మేపుతూ వారు జీవనం సాగిస్తున్నారు. పొలాల్లోనే తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. వెంకటేశ్వర్లు నాయక్‌కు ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య కోటేశ్వరమ్మతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి పెద్దకుమారుడు మంగ్యానాయక్ (19)తో పాటు మరో కుమారుడు ఉన్నాడు. కొంతకాలం క్రితం కోటేశ్వరమ్మతో వెంకటేశ్వరనాయక్ విడాకులు తీసుకున్నాడు. ఆ తర్వాత ప్రమీల అనే మహిళను వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య కుమారుడు మంగ్యానాయక్ తండ్రి వద్దనే ఉంటున్నాడు. ఆస్తిలో వాటా సొమ్ము ఇవ్వాల్సి వస్తుందనే కారణంగా పది రోజుల క్రితం కుమారుడిని తండ్రి చంపేసి.. మృతదేహాన్ని కాలువలో పూడ్చేశాడు. మంగ్యానాయక్ బంధువులు ఈ విషయాన్ని తెలుసుకుని క్రోసూరు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడు వెంకటేశ్వర్లు నాయక్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరాన్ని అంగీకరించాడు. ఈ క్రమంలో మొదటి భార్య కోటేశ్వరమ్మ, బంధువులు ఎర్రబాలెం చేరుకున్నారు. వెంకటేశ్వర్లు నాయక్‌ను అడ్డుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో సీఐ సురేశ్‌ను వారు అడ్డగించారు. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ తర్వాత మృతదేహాన్ని వెలికితీయడంతో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా చంద్రబాబు

**హోంమంత్రి అమిత్ షాతో భేటీ**

**రాష్ట్ర సమస్యలపై ఇరునేతల చర్చ.. అశోక్‌గజపతికి గవర్నర్ ఇవ్వడంపై కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ,జూలై15(నినాదం):** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు మంగళవారం సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ జరిగినట్టు- సమాచారం. పోలవరం, బనకచర్లపై ఏపీ వైఖరిని కేంద్ర హోం మంత్రికి చంద్రబాబు వివరించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గవర్నర్‌గా నియమించడంపై హోం మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చంద్రబాబు సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు- తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటు-న్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించాల్సిన అవసరాన్ని సీఎం.. హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీ-ఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు- సీఎం.. చెప్పారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను సైతం అమిత్ షాకు వివరించారు సీఎం చంద్రబాబు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి చెప్పారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని అమిత్ షా కు చెప్పారు.

## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

**క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి**

**ప్రధాని మోడి తదితరుల శుభాకాంక్షలు**

కాలిఫోర్నియా,నినాదం:: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరిగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగానిలుస్తుంద న్నారు. అంతర్జాతీయ అంత రిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలు దేరింది. భారత వ్యోమగామి శుభాంశుశుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నీ యెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరు కోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నా రు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## ఎలాంటి ఆంక్షలనైనా ఎదుర్కొంటాం..



ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు 50 రోజుల్లోపు ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తానంటూ రష్యాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, ఈ హెచ్చరికలను రష్యా కొట్టిపారేసింది. అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది.

"రష్యాపై ఇప్పటికే పెద్దఎత్తున ఆంక్షలు అమలులో ఉన్నాయి. వాటిని మేం సమర్థంగా ఎదుర్కొంటున్నాం. కొత్తవాటినీ దీటుగా ఎదుర్కొంటామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు" అని రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ ధీమా వ్యక్తం చేశారు. చైనాలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సభ్యదేశాల విదేశాంగశాఖ మంత్రులు సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారానికి 50 రోజుల సమయం ఇవ్వడం వెనుక ట్రంప్ ఆంతర్యాన్ని తెలుసుకోవాలని ఉందన్నారు. గతంలోనూ 24 గంటలు, 100 రోజులు ఇలా గడువులు ఇచ్చారని గుర్తుచేశారు.

వేలాది మంది అఫ్గానీయులకు.. బ్రిటన్‌లో 'రహస్య పునరావాసం' ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వ్యవహారంలో రష్యా వైఖరిపై ట్రంప్ ఇప్పటికే పలుమార్లు మండిపడ్డారు. సోమవారం నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుత్తెతో భేటీ సందర్భంగా.. పుతిన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. "పుతిన్ పగలు అందంగా మాట్లాడతారు. రాత్రయితే ప్రజలపై బాంబులతో విరుచుకుపడతారు. ఆ ప్రవర్తన నచ్చట్లేదు" అని దుయ్యబట్టారు.

## ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసే లక్ష్యం

**వ్యాపార నైపుణ్యాలు వెలికితీసి ప్రోత్సహిస్తాం: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్**

**అమరావతి:**మహిళలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారు గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లైవ్లీ హుడ్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిఫ్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంను తాడేపల్లిలోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. వారిలో దాగున్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి వారిని బలమైన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని చిన్న చిన్న వ్యాపార సంస్థలు నెలకొల్పి అంచెలంచెలుగా రూ. కోటి టర్నోవర్ సాధించే సంస్థలుగా రూపాంతరం చెందేలా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఆ విద్యార్థులు కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం : ఏపీ సర్కార్

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనారోగ్య కారణాలతో మరణించిన విద్యార్థులు కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం చేయనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఏపీ మంత్రి డోలాబాల వీరాంజనేయస్వామి మీడియాకు తెలియజేశారు. నేడు సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై అధికారులతో మంత్రి వీరాంజనేయస్వామి సమావేశం నిర్వహించారు. హాస్టల్లో ప్రవేశాలు, విద్యార్థులు ఆరోగ్యం, ఆహారం, భద్రత, అట్రాసిటీ బాధితులకు పరిహారం, పీఎం ఆదర్శ్ గ్రామ్ యోజన తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ఏదేని అనారోగ్య కారణాలతో మరణించిన గురుకుల, సంక్షేమ హాస్టల్ల విద్యార్థులు కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. గురుకులాల్లో, సంక్షేమ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ముందే అందజేయాలని సూచించారు. విద్యార్థులు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

**పలు సూచనలు చేస్తూ టిడిపి వినతిపత్రం**

**ఢిల్లీలో ఇసిని కలిసిన పార్టీ నేతలు**

**న్యూఢిల్లీ, (నినాదం)** సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. ఢిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ పక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది. ఓటర్ల జాబితాపై సంప్రదింపులు, పర్యవేక్షణకు ప్రతి నెలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలనికూడా నేతలు సూచించారు.

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

### యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం.. ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

**న్యూఢిల్లీ,(నినాదం):** యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు- సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరఫున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకా ఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న చర్యలకారణంగా ఉరిని యెమెన్ పాలకులు వాయిదా వేశారు. దీంతో బ్లడ్ మనీ చర్చలకు మరోమారు అవకాశం ఏర్పడింది.

# తెలంగాణ వ్యాప్తంగా సైబర్ మోసాలపై ఎస్‌బీఐ అవగాహన కార్యక్రమం





**హైదరాబాద్, జూలై 15 (నినాదం):** భారతదేశంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తెలంగాణవ్యాప్తంగా సైబర్ మోసాలపై ఒక భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది బ్యాంక్ చేపట్టిన అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. ఈ ప్రచారం పార్కులు, మెట్రో స్టేషన్లు, ఇండోర్ స్టేడియంలు, సూపర్ మార్కెట్లు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, పెన్షనర్ల సంఘాలలో సహా 40కి పైగా బహిరంగ ప్రదేశాలలో జరిగింది. తద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఇది చేరుకుంది. 1,000 మందికి పైగా ఎస్బీఐ ఉద్యోగులు ఈ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొన్నారు. సైబర్ మోసాలు పెరుగుతున్న బెడద గురించి, అలాగే వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో ఈ ప్రచారానికి ఎంతగానో ప్రాధాన్యత పెరిగింది. సమాజంలోని విభిన్న వర్గాల ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది.

ఈ అవగాహన కార్యక్రమాలలో ప్రజల దృష్టిని ఆకర్షించడానికి, కీలక సందేశాలను సమర్థవంతంగా చేరవేయడానికి పెద్ద స్క్రీన్‌లపై విద్యాపరమైన ఆడియో, వీడియో కంటెంట్‌ను ప్రదర్శించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి సులభంగా అర్థం చేసుకునే చిట్కాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. సాధారణంగా మోసగాళ్లు ఉపయోగించే మోసపూరిత పద్ధతులపై ప్రత్యక్షంగా వివరించారు. దీనివల్ల ప్రజలు అనుమానాస్పద ప్రవర్తనను గుర్తించి, స్పందించగలిగారు. ప్రజలు మోసాల బారిన పడకుండా రక్షించడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని, సాధనాలను వారికి అందించారు.

ఈ సెషన్లలో పాల్గొన్నవారు తాము ఎదుర్కొన్న మోసపూరిత సందేశాలు, కాల్స్ గురించి తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకోవడం వల్ల ఈ కార్యక్రమం మరింత ఆసక్తికరంగా మారింది. జనరల్ మేనేజర్ నరేష్ కుమార్ మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ విపిన్ కె సింగ్‌తో పాటు ప్రాంతీయ మేనేజర్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ప్రజలతో సంభాషిస్తూ వారు సాధారణంగా ఎదుర్కొనే మోసపూరిత పద్ధతులను వివరించారు. కష్టపడిన సంపాదనను సైబర్ బెదిరింపుల నుంచి రక్షించుకోవడానికి అవసరమైన చిట్కాలను కూడా వారితో పంచుకున్నారు.


**Protium**

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం,
ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా ప్రాయముగా స్వాధీనము చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. భౌతిక స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS035EEL2322067, 2(ఎ) 1 శ్రీ మహాలక్ష్మీ బిన్ని రైస్ మిల్ దాని ప్రొప్రైటర్ యాకంత్ర చారీ కలకొండ, (బి) యాకంత్ర చారి కలకొండ (సి) జ్యోతి కలకొండ అందరి నివాసం : ఇం.నం.5 65/1, పల్లారుగూడ సంగెం, మొంద్రాయి, వరంగల్, తెలంగాణ- 506331 మరియు 233/సి, పల్లారుగూడ సంగెం, మొంద్రాయి వరంగల్, తెలంగాణ- 506331 మరియు 234/ఎ/1, 5 65/1, పల్లారుగూడ సంగెం, మొంద్రాయి వరంగల్, తెలంగాణ- 506331. | 4. తేది: 10-జూన్-2024 5. 03-జూన్-2024 నాటికి రూ. 8704841.17/- (రూపాయలు ఎనభై ఏడు లక్షల నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఒక్కటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) తేది : 03-జూన్-2024 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. 6. 17-నవంబర్- 2024 7. 14-జూలై-2025 నాటికి రూ. 1,01,06,861/- (రూపాయలు ఒక కోటి, ఒక లక్ష, ఆరు వేల ఎనిమిది వందల అరవై ఒక్కటి మాత్రమే) | ఆస్తి-1. సబ్ రిజిస్ట్రార్ వరంగల్ యొక్క కేంద్రపాలిత అధికార పరిధిలోని జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ పరిధిలో వరంగల్, సంగెం మండలం, పల్లారుగూడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.234/ఎ/1లోని 1210 చ.గ.ల డోర్ నెం. 5-65/1 గల ఖాళీ ప్రదేశముతో రైస్ మిల్ ఆస్తి యావత్తు. సరిహద్దులు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3483/2019 ప్రకారం 1210 చ.గ.ల విస్తీర్ణమునకు సరిహద్దులు: తూర్పు: ర& భ రోడ్డు సంగెం నుండి చింతలపల్లి, పడమర: బుక్కా సమ్మయ్య యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: బొంత ఈదయ్య యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: బుక్క సమ్మయ్య యొక్క వ్యవసాయ భూమి. అందులో అన్ని హక్కులు, భవనములు, కట్టడాలు మరియు అనుబంధ అనుభోగ హక్కులతో పాటు. ఆస్తి-2. రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ సబ్ జిల్లా వరంగల్ రూరల్ మరియు పల్లారుగూడ గ్రామపంచాయతీ బోర్డు పరిధిలోని వరంగల్ జిల్లా, సంగెం మండలం, పల్లారుగూడ గ్రామం వద్ద ఉన్న బ్లాక్ నెం.5, 1089 చ.గ.లు లేదా 910.51 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమి, సర్వే నెం.233/సిలోని ఖాళీ భూమి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2582/2023 ప్రకారం 1089 చ.గ.ల విస్తీర్ణమునకు సరిహద్దులు: తూర్పు: యజమానుల భూమి & 15'-0' వెడల్పు రోడ్డు, పడమర: కొమురయ్య భూమి, ఉత్తరం: బి.ఇద్దయ్య భూమి, దక్షిణం: సమ్మయ్య భూమి. | 9. రూ. 77,42,000/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల నలభై రెండు వేలు మాత్రమే) 10. రూ. 7,74,200/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందలు మాత్రమే) 11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 02-ఆగస్టు-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 01- ఆగస్టు-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 24-జూలై-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.

తేది: 16.07.2025, ప్రదేశము: వరంగల్, తెలంగాణ — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, (అధీకృత అధికారి)


## ప్రవచనమాల విశిష్టతను కొనియాడిన
# జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, జూలై 15 (నినాదం):** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిబియసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి నేడు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న 'జీవన కళ – ప్రత్యేక ప్రవచనమాల 2025'కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక మౌలికతపై కేంద్రీకృతమైన ప్రవచనాలను శ్రద్ధగా ఆలకించి, జీవితాన్ని ఒక కళలాగా అర్థవంతంగా, సార్థకంగా గడిపే ప్రేరణను అందిస్తున్న ఈ ప్రవచనమాల విశిష్టతను కొనియాడారు.

# భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసిన యాజమాన్యం





**కుత్బుల్లాపూర్, జూలై 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కళాశాల యాజమాన్యం నిర్వహించారు. 2025 బ్యాచ్‌కు చెందిన బీకాం కంప్యూటర్ అప్లికేషన్లు, బి బి ఏ, బి ఎస్ సి న్యూట్రీషియన్, పబ్లిక్ హెల్త్ విభాగాలలో చదివిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు తమ కళాశాలలో జరిగిన స్మృతులను పునఃస్మరించుకుంటూ గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి గుర్తుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన సేవా భారతీ కోఆర్డినేటర్ ఓం ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో మంచి ప్రవర్తన ఎలా ఉండాలి, మంచి వ్యక్తిత్వాన్ని ఎలా అలవర్చుకోవాలి అనే విషయాలపై స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. యువత చైతన్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భాగ్యరధి విద్యాసంస్థల ఛైర్మన్ నెవళి వెంకట్ రెడ్డి, విద్యార్థులకు తమ కెరీర్ లక్ష్యాలను చేరుకోవడంలో పట్టుదల, దృఢ సంకల్పం అవసరమని పేర్కొన్నారు. విద్య వలన ఏర్పడే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భాగ్యరధి డిగ్రీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు అభివృద్ధికి జాబ్ ప్లేస్‌మెంట్లు, శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం వారికి స్ఫూర్తినిచ్చేలా మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనాలని, విజయాలు సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ముఖ్య అతిధుల చేతులమీదుగా అందజేశారు.

## రిజర్వేషన్ అమలు తర్వాతే..
# ఎన్నికలు నిర్వహించాలి

### మాజీ ఎంపీపీ చింత కవిత రాధ రెడ్డి



**కోదాడ రూరల్ జూలై 15 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. .కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆమె విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్రం సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, మహిళలకు స్వేచ్ఛ లేదని అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో కూడా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, చిమిరియాల మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు ,ఎర్రవరం టిఆర్ఎస్ ఇంచార్జి వేమూరి మాధవరావు, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే ఉద్దండు ,పట్టణ యువజన అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ,పట్టణ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**UNITY Small Finance Bank** — **Unity Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, శాంతాక్రజ్ (ఈ), ముంబాయి - 400098

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/9(1) క్రింద 30/15 రోజుల అమ్మకం గురించి ప్రజానీకానికి నోటీస్**

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ సెంట్రం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌తో అమలు చేయబడిన బిజినెస్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ తేది: 26.10.2021 ప్రకారం దిగువ తెలిపిన రుణగ్రహీత యొక్క అసైనీ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉన్నారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు బకాయిలను రాబట్టుకునేందుకు "ఆన్‌లైన్ ఇ-వేలం" ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయిస్తారని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయుచున్నారు. దిగువ తెలిపిన ఇతర నిబంధనలతోపాటుగా ఈ ఆస్తి "ఎక్కడ ఎలావుందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎటువంటి రికోర్స్‌లేని" ప్రాతిపదికపై ఖచ్చితంగా విక్రయించబడును.

| రుణగ్రహీతల పేరు/ రుణం వివరాలు | రిజర్వు ధర/ బయానా/ వేలం తేది/ బయానా తేది |
|---|---|
| రుణగ్రహీతల పేర్లు:- కృష్ణ డైరీ ఫార్మ్, గొలుసుల కృష్ణ యాదవ్, గొలుసుల బచ్చమ్మ, డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 11-12-2023/రూ.1385788.9/- | రిజర్వ్ ధర రూ. 14,00,000/- బయానా రూ. 1,40,000/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: అప్పుడు రంగారెడ్డి జిల్లా, ఇప్పుడు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, అప్పుడు మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ, ఇప్పుడు జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం, మల్కాజ్‌గిరి నగర్, యాదవ్ నగర్ వద్ద ఉన్న 487.50 చ.గ.లు లేదా 407.55 చ.మీ.లలోని 21.0 చ.గ.లు లేదా 17.55 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 625.0 చ.అ.ల (అన్ని కామన్ ఏరియాలతో కలుపుకొని) సూపర్ బిల్ట్‌అప్ ఏరియా కలిగిన సర్వే నెం. 713/1లోని ప్లాట్ నెం.లు 11/ఎ/1 & 11/ఎ/2లలో ఇం.నెం. 13-64 & 13-65 గల ఆవరణము, మున్సిపల్ ఇం.నెం. 13-64/204 (పిటిఐ నం. 1170400605), గాయత్రీ నివాస్‌లోని యొక్క మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 204 యావదాస్తి. సరిహద్దులు (తనఖా డీడ్ ప్రకారం) ఉత్తరం: ఎఫ్.నం. 203, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఎఫ్.నం. 204. | |
| రుణగ్రహీత పేర్లు:- లక్ష్మీ మిల్క్ డెయిరీ ఫామ్, అజ్మీరా లక్ష్మీ, అజ్మీరా రాజేందర్ డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 14-06-2024/రూ.2089589/- | రిజర్వ్ ధర రూ. 29,66,400/- బయానా రూ. 2,96,640/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట్ పరిధిలలోని వరంగల్ రూరల్ జిల్లా, దుగ్గొండి మండలం, రాజ్యతాండ జి.పి. వద్ద ఉన్న ఎసిసి 294.84 చ.అ.లు మరియు 323.00 చ.అ.ల ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ 709.24 చ.గ.లు విస్తీర్ణము గల జి.పి. ఇం.నెం. 2-42/1 గల ఖాళీ ప్రదేశము మరియు ప్రస్తుతమున్న ఇల్లు గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: జి.పి. రోడ్డు, పశ్చిమం: అజ్మీరా రాములు ఇల్లు, ఉత్తరం: అజ్మీర రాములు ఓపెన్ ప్లేస్, దక్షిణం: బానోతు బాలు ఓపెన్ ప్లేస్ & హనుమాన్ ఆలయం. | |
| రుణగ్రహీతల పేర్లు:- ఎన్ఎన్ యార్డ్స్, పారిపల్లి అనిల్‌కుమార్, పారుపల్లి రాజయ్య, పారుపల్లి శోభ, డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 08-08-2023/రూ. 2137368.62/- | రిజర్వ్ ధర రూ. 26,59,680/- బయానా రూ. 2,65,968/- వేలం తేదీ: 30.07.2025, బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: తెలంగాణ, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ మండలం, లింగారెడ్డి గ్రామ పంచాయతీ, సిద్దిపేట్ గ్రామం వద్ద ఉన్న నెం. 3-32 గల భూమి & భవనము కలిగిన స్థిరాస్తి యావత్తు. భూమి 270 చదరపు గజాలు లేదా 225.74 చదరపు మీటర్ల విస్తీర్ణం మరియు ప్లింత్ ఏరియా 684.16 చదరపు అడుగులు మరియు ఎసిసి షీట్ ప్లింత్ ఏరియా 287.00 చదరపు అడుగులు. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) తూర్పు: పోచంగారి రాజశేఖర్ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: వంగ లింగారెడ్డి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వంగ లింగారెడ్డి ఓపెన్ ప్లేస్. | |
| రుణగ్రహీతల పేర్లు:- ఎస్ ఎస్ లిమిటేషన్స్, ఖైరున్నిసా మొహమ్మద్ ఇర్ఫాన్ డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 13-09-2023/రూ.2919081.9/- | రిజర్వ్ ధర రూ. 24,66,900/- బయానా రూ. 2,46,690/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: టి.ఎస్., హైదరాబాద్, వట్టేపల్లి, ఫాతిమా నగర్ వద్ద ఉన్న 66.66 చ.గ.లు లేదా దానికి సమానమైన 57.73 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 59 యొక్క భాగములోని మున్సిపల్ నెం. 19-3-294/ఎ/10/67/ఎ, (పిటిఐఎన్ నెం. 1101901374) కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తనఖా (తనఖా పత్రం ప్రకారం) తూర్పు-రహదారి, పడమర: ప్లాట్ నెం. 58, ఉత్తరం: సయ్యద్ నసీర్ యొక్క ప్లాట్ నెం. 59 యొక్క భాగం, దక్షిణం: ఖాజా మొయినుద్దీన్ యొక్క ప్లాట్ నెం.59 యొక్క భాగం. | |
| రుణగ్రహీత పేరు:- శ్రీ రామ కిరణ అండ్ ఫ్యాన్సీ జనరల్ స్టోర్స్, 2. అద్దంకి ఆది లక్ష్మి 3. అద్దంకి ఆది లక్ష్మి 4. అద్దంకి నాగ మల్లేశ్వరరావు డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 16-05-2024/రూ. 2597721/- | రిజర్వ్ ధర రూ. 24,39,900/- బయానా రూ. 2,43,990/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, చేబ్రోలు ఉప జిల్లా, వడ్లమూడి గ్రామ పంచాయతీ ప్రాంతం, వడ్లమూడి గ్రామం, డి. నెం. 219 డోర్ నెం. 10-4, అసిస్ట్ నెం. 1785 వద్ద ఉన్న స్థిరాస్తి మొత్తం మరియు పార్శిల్, 484.22 చదరపు గజాలు లేదా గడ్డితో కప్పబడిన విస్తీర్ణం 404.67 చదరపు మీటర్లుతో ఇల్లు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 15 అడుగుల వెడల్పు మార్గం, పశ్చిమం: స్థలం అద్దంకి భవ్య బంధవికి చెందినది, ఉత్తరం: స్థలం యెమినేని నాగర్జుకి చెందినది, దక్షిణం: సర్కార్ డొంకా. పై సరిహద్దుల లోపల 484 చదరపు గజాలు లేదా 404.67 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలంతో ఇల్లు. | |
| రుణగ్రహీత పేరు:- ఎస్ఎస్ఎస్ కంప్యూటర్ సర్వీస్ పాయింట్ సాయి టెక్నాలజీస్, 2. బల్లికొండ సతీష్ 3. బల్లికొండ సంధ్య డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 21-05-2024/రూ. 2763018/- | రిజర్వ్ ధర రూ. 36,86,400/- బయానా రూ. 3,68,640/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: జిల్లా రిజిస్టర్ వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్టర్ వరంగల్ (ఆర్. ఓ) అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జిల్లా ప్రస్తుతం హనుమకొండ జిల్లా, హంటర్ రోడ్డు, సంతోషిమాత కాలనీ, హంటర్ రోడ్ సంతోషిమాత కాలనీ వద్ద ఉన్న జి దబ్ల్యు ఎం సి ఇంటి నెంబర్ 12/08/236/4/1 గల 100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఉరూస్ గ్రామంలోని సర్వేనెంబర్ 661 లో ప్లాట్ నెంబర్ 14 మరియు 12/బి (పార్ట్) లోని ఖాళీ ప్రదేశముతో మొదటి అంతస్తు యొక్క స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | |
| రుణగ్రహీత పేరు: యూనిక్ ఓస్టియో జోన్, 2. మేకల రోహిణి, 3. పిపల్ల లక్ష్మీ డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 03-01-2024/రూ.1523192.07/- | రిజర్వ్ ధర రూ. 12,75,000/- బయానా రూ. 1,27,500/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: తెలంగాణ- 509358, మహబూబ్‌నగర్ జిల్లా, ఆమన్‌గల్ మండలం, కడ్తాల్, బ్లాక్ నెం. 5 (పాత బ్లాక్ నెం.2) వద్ద ఉన్న 171.1 చ.గ.లు విస్తీర్ణము ఇల్లు నం.5-88 (పాత 2-161/258) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం- 10 అడుగుల కాలనీ రోడ్, దక్షిణం - షెరి సంధు, తూర్పు- షెరి సంధు, పశ్చిమం-షెరి సంధు. | |
| రుణగ్రహీత పేరు:- సునీత ట్రేడర్స్, సిద్దం సహదేశ్వర్ రెడ్డి, సిద్దం సునీత డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 11-12-2023/రూ. 18404098.11/- | ఆస్తి నం.1 కోసం రిజర్వ్ ధర: రూ. 1,00,29,600/- ఆస్తి నం.2 కోసం రిజర్వ్ ధర: రూ. 67,27,050/- ఆస్తి నం.1 కోసం బయానా:- రూ. 10,02,960/- ఆస్తి 2 కోసం బయానా:- రూ. 6,72,705/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ:- ఆస్తి 1:- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎల్‌బి నగర్, ఎల్‌బి నగర్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, శక్తి నగర్ వద్ద ఉన్న "స్మార్ట్ సిటీ"గా పిలువబడే బ్లాక్ నెం.2, వార్డు నెం.8, సర్వే నెం. 57 (భాగము)లోని 11,922 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలోని 59.94 చ.గ.లు లేదా 50.11 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 200 చ.అ.ల 2 కార్ పార్కింగ్ (ఒక్కొక్కటి 100 చ.అ.ల కార్ పార్కింగ్) మరియు 1665 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణము గల బి-బ్లాక్‌లోని సగం పూర్తి అయిన నివాస ఫ్లాట్ నెం. బి-401 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (సేల్ డీడ్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్ మరియు 6'6" వెడల్పు కారిడార్. ఆస్తి 2:- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎల్‌బి నగర్, టిఎస్, ఎల్.బి.నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, హస్తినాపురం నార్త్, బ్లాక్ నెం.7, వార్డు నెం.8 వద్ద ఉన్న 11.62 చ.మీ.లకు సమానమైన లేదా 133.5 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 58/1/కె (పాత సర్వే నెం. 58/భాగము) లోని ప్లాట్ నెం. 240 ఉత్తరం భాగము గల స్థిరాస్తి అయిన భూమి యావదాస్తి. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) ఉత్తరం: ప్లాట్ నెం. 241, దక్షిణం: ప్లాట్ నెం. 240 దక్షిణ భాగం, తూర్పు: పార్క్, పశ్చిమం: 40' వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీత పేరు:- ఫైవేస్ ట్రావెల్ ఏజెన్సీ, ఇబద్ అహ్మెద్, 3. నిదా ఫిర్దోస్ రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005011543 డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 05-02-2024/రూ.2595175.68/- | రిజర్వ్ ధర రూ. 25,00,000/- బయానా రూ. 2,50,000/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: టిఎస్, హైదరాబాద్, టోలిచౌకి, బృందావన్ కాలనీ సమీపాన హలీం షా కాలనీ వద్ద ఉన్న మున్సిపల్ నెం. 9-4-97/18 గల ఆవరణములోని 182.00 చ.గ.ల విస్తీర్ణములో 12 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో ప్లాన్‌లో చూపించినట్లుగా కామన్ ఏరియాలతో కలుపుకొని 812 చ.అ.ల సూపర్ ప్లింత్ బిల్టప్ ఏరియా కలిగిన షా రెసిడెన్సీగా పిలువబడే భవనములో భాగముగా ఏర్పడిన మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఫ్లాట్ నం. 101, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: ఖాళీ ప్రదేశము/ రోడ్డు. | |
| రుణగ్రహీత పేరు:- కెఎస్ఆర్ ట్రేడర్స్, కె. రవికాంత్, కె.రాణి రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001130, USFBHYDLOAN000005003562 డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 21-05-2024/రూ. 7171555/- | రిజర్వ్ ధర రూ. 85,10,400/- బయానా రూ. 8,51,040/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: ఆస్తి నం. 1:- తెలంగాణ రాష్ట్రం, కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్- 500018, సనత్ గనర్, సిజెక్ కాలనీ, మున్సిపల్ నెం. 7-2-1813/5/ఎ/1 గల ఆవరణములలోని 12600 చ.గ.లలో 39 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు సుమారు 100 చ.అ.ల ఏరియా, 966 చ.అ.ల విస్తీర్ణము గల వాసవీ ఇంద్రప్రస్థ, గ్రౌండ్ ఫ్లోర్, యూనిట్ సం. జి-1 గల ఫ్లాట్ అయిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: యూనిట్ నెం. జి.2, దక్షిణం: లిఫ్ట్ మరియు మెట్లు, తూర్పు: కామన్ పాసేజ్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. ఆస్తి నెం. 2:- తెలంగాణ రాష్ట్రం, కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్- 500018, సనత్ గనర్, సిజెక్ కాలనీ, మున్సిపల్ నెం. 7-2-1813/5/ఎ/1 గల ఆవరణములలోని 12600 చ.గ.లలో 39 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు సుమారు 100 చ.అ.ల ఏరియా, 966 చ.అ.ల విస్తీర్ణము గల వాసవీ ఇంద్రప్రస్థ, గ్రౌండ్ ఫ్లోర్, యూనిట్ నం. జి-2 గల ఫ్లాట్ అయిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: యూనిట్ నం. జి-1బీ తూర్పు: కామన్ పాసేజ్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | |
| రుణగ్రహీత పేరు:- శ్రీ వెంకటేశ్వర జ్యూట్ బ్యాగ్స్, మామిల్లా పవన్ కుమార్, మామిల్లా నాగ రంజని రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014012 డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 09-12-2024/రూ. 10334101.42/- | ఆస్తి రిజర్వ్ ధర -1 రూ. 74,09,880/- బయానా రూ. 7,40,988/- ఆస్తి -2 (ఓపెన్ ప్లాట్) రిజర్వ్ ధర రూ. 1,07,02,800/- బయానా రూ. 10,70,280/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ-1: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం.450 యొక్క భాగములోని ఎ.సి.సి. షీట్స్ 2700.0 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో 423.5 చ.గ.లు లేదా 354.04 చ.మీ.ల విస్తీర్ణము గల నం. 1-898/1, (పిటిఐఎన్ నం. 1226209971) గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: సర్వే నం. 450, దక్షిణం: సర్వే నం. 450, తూర్పు: 30' వెడల్పు రోడ్, పశ్చిమం: సర్వే నం. 450. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరంలో మొదటి పార్టీ/రిలీజర్ ఈ దస్తావేజుపై స్వేచ్ఛా సంకల్పం మరియు సమ్మతితో సంతకం చేసిన సాక్ష్యం. ఆస్తి వివరణ-2: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం.450 లోని 423.5 చ.గ.లు లేదా 354.04 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: సర్వే నం. 450, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీత పేరు:- అన్సారీ ట్రేడర్స్, టి. ఎండి ఖాసీం, 3. ఫర్హానా బేగం రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015170 డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 06-01-2025/రూ.5219763.1/- | రిజర్వ్ ధర రూ. 74,74,300/- బయానా రూ. 7,47,430/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ:- రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పటాన్‌చెరు, జి.పి. పాటి ఘనాపూర్ గ్రామం వద్ద ఉన్న 267 చ.గ.లు లేదా 223.2 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 223, 224 మరియు 225లోని ఖాళీ ప్లాట్ నెం. 117 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: పొరుగు ఓపెన్ ల్యాండ్, పడమర: ప్లాట్ నెం. 119 & 120, ఉత్తరం: పొరుగువాకి ఖాళీ భూమి, దక్షిణం: 25 వెడల్పు ప్రో రోడ్. | |
| రుణగ్రహీత పేరు:- అమ్జాద్ బ్యాగ్స్ టైలరింగ్ & సేల్స్, శ్రీ. మహమ్మద్ అమ్జాద్ అలీ, మహబూబ్ యాస్మిన్ కౌసర్ రుణ ఖాతా నెం. CFSLHYD-LOAN000005001323 డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 06-07-2022/రూ. 2641665.24/- | రిజర్వ్ ధర రూ. 10,36,800/- బయానా రూ. 1,03,680/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ:- రిజిస్టర్డ్ జిల్లా: రంగారెడ్డి జిల్లా, సబ్ జిల్లా: షామీర్‌పేట్, యాద్గరపల్లి గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, యాద్గర్‌పల్లి తూర్పు గ్రామము వద్ద ఉన్న 110.0 చ.గ.లు లేదా 91.96 చ.మీ.ల విస్తీర్ణం గల గ్రామకంఠం ఖాళీ ప్రదేశం యావదాస్తి. సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: పి. రాములు ఓపెన్ ప్లాట్, దక్షిణం: కృష్ణ ఓపెన్ ప్లాట్, తూర్పు: రోడ్డు, పశ్చిమం: పి. కుమార్ ఓపెన్ ప్లాట్. | |
| రుణగ్రహీత పేరు:- సవితా ట్రేడర్స్, యోగేష్ కుమార్ చండక్ 3. ప్రభావతి చండక్ 4. ఆయుర్భవ ఆర్గానిక్స్ ఎల్ఎల్‌పి, 5. ప్రీతి చండక్ 6. పూజా బజాజ్ 7. గోపాల్ చండక్. రుణ నోటీసు తేదీ/మొత్తం: 05-02-2024/రూ. 16920866.99/- | రిజర్వ్ ధర రూ. 1,40,00,000/- బయానా రూ. 14,00,000/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ:- తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, ప్రస్తుత బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ క్రింద గంధంగూడ గ్రామం వద్ద సర్వే నెం.4 & 5 లలో 312 చ.గ.లు తత్సమానమైన 260.8 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.లు 10 & 12 లో మొత్తం 3870 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (ఆర్‌సిసి కలిగి) ఇం.నెం. 2-10/12 (పిటిఐ నెం. 1260511956) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం.6 & 7, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 20' వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీత పేరు: సిరి లేడీస్ టైలర్స్, చుక్కా పెద్దయాదయ్య, చుక్కా పెద్ద అందాలు, డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 18-07-2024/రూ. 12,49,229 | ఆస్తి రిజర్వ్ ధర: రూ. 24,14,700/- ఆస్తి కోసం బయానా రూ. 2,41,470/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, జెడ్.పి. యాదాద్రి భువనగిరి, ఎం.పి. చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామం వద్ద ఉన్న గ్రామకంఠం ఏరియాలో 207.00 చ.గ.లు లేదా 173.06 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాలో 36.00 చ.అ.ల ఆర్.సి.సి. రూఫ్ మరియు 684.00 చ.అ.లు ఎసిసి రూఫ్ కట్టుబడి ప్రదేశముతో బ్రిక్ గోడలతో నిర్మించబడిన ఇంటి నం. 1-126, అసెస్‌మెంట్ నం. 1256200130 గల స్థిరాస్తి అయిన ఇల్లు యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: అర్రా భుజంగం ఇంటి తర్వాత 3'లేన్. దక్షిణం: గైరా మారయ్య ఇంటి తర్వాత 3'లేన్. తూర్పు: 30' వెడల్పు రోడ్డు. పశ్చిమం: 12'-0" వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీత పేరు: ద్వాలీ పౌల్ట్రీ ఫారం, ధరావత్ సురేష్, ధరావతు ద్వాలీ. డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 09-12-2024/ రూ.26,24,085.04/- | ఆస్తి కోసం రిజర్వు ధర రూ. 62,73,000/- ఆస్తి కోసం బయానా రూ. 6,27,300/- వేలం తేదీ: 13-08-2025 బయానా తేదీ: 11.08.2025 |
| ఆస్తి వివరణ:- జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట్ కార్యాలయ పరిధిలోని వరంగల్ జిల్లా, నర్సంపేట్, చెన్నారావుపేట్, అహ్మెదాబాద్, సూర్యాపేట తాండ వద్ద ఉన్న సర్వే నెం. 225/^a గల 4840.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: దారావత్ కొండ యొక్క వ్యవసాయ భూమి. దక్షిణం: సొంత దారి, పశ్చిమం: దారావత్ అగ్య యొక్క వ్యవసాయ భూమి. ఉత్తరం: దారావత్ ద్వాలీ యొక్క వ్యవసాయ భూమి. | |
| రుణగ్రహీత పేరు: సి ఎస్ ఫ్యాబ్రికేషన్, టి చందన్ సింగ్, రాధిక బాయి. డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 20.06.2024/రూ. 28,65,269.22/- | ఆస్తి కొరకు రిజర్వు ధర: రూ.1,39,32,000/- ఆస్తి కోసం బయానా రూ. 13,93,200/- వేలం తేదీ: 30.07.2025 బయానా తేదీ: 28.07.2025 |
| ఆస్తి వివరణ:- ఆస్తి :- టిఎస్, హైదరాబాద్, ఖైరతాబాద్, ప్రేమ్ నగర్ వద్ద ఉన్న 182 చ.గ.లు లేదా 152.15 చ.మీ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 6-3-17/2 కలిగి ఉన్న స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: లఖన్ సింగ్ యొక్క పొరుగువారి ఇల్లు. దక్షిణం: దయానంద్ యొక్క పొరుగువారి ఇల్లు. తూర్పు: జిజి బాయి ఇల్లు. పశ్చిమం: రోడ్డు. | |

**ఈ నోటీసు SARFAESI చట్టం మరియు దాని కింద రూపొందించిన నియమాల ప్రకారం రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులకు 30 రోజులు/15 రోజుల నోటీసును చట్టబద్ధంగా అమలు చేయబడుతుంది.**

**ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:** 1. ఆస్తి రిజర్వుధర కంటే తక్కువగా విక్రయించబడదు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారనకు లోబడి అమ్మకం ఉంటుంది. ఆస్తి "ఎక్కడ ఎలావుందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎటువంటి రికోర్స్‌లేని" ప్రాతిపదికపై ఖచ్చితంగా విక్రయించబడును. 2. ఇ-వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. ARCA EMART PVT LTD వెబ్ పోర్టల్: www.auctionbazaar.com ద్వారా "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది. 3. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్లు www.auctionbazaar.com లో లభించును. 4. బిడ్డర్లు చెల్లుబాటు అగు ఇ-మెయిల్ ఐడి కలిగివుండవలెను (M/s. ARCA EMART PVT LTD (Auctionbazaar.com) ద్వారా సంబంధిత సమాచారం మరియు ఐడి & పాస్‌వర్డ్ కేటాయింపు ఇ-మెయిల్ ద్వారా పంపబడుతుంది కనుక కాగోరు బిడ్డరుకు ఇ-మెయిల్ అవసరము). 5. కాగోరు అర్హతగల బిడ్డర్లు ARCA EMART PVT LTD, (Auctionbazaar.com) 6-3-1090/1/1, 2వ అంతస్తు, పార్ట్ బి, ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 తెలంగాణ, భారతదేశం. వెబ్‌సైట్ www.auctionbazaar.com, హెల్ప్ లైన్ నెం. 91-8370969696, +91-9581498999, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి ఇ-వేలం తేది వరకు ఇ-వేలము పై ఆన్‌లైన్ శిక్షణ ఉపయోగించుకోవచ్చును. అధీకృత అధికారి/ బ్యాంక్ లేదా M/s. ARCA EMART PVT LTD (Auctionbazaar.com) ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్య/ విద్యుత్ వైఫల్యం/ ఏదేని ఇతర సాంకేతిక పొరపాట్లు/ వైఫల్యం మొదలైనవాటికి బాధ్యత వహించదు. అటువంటి కంటింజెంట్ పరిస్థితులను నివారించేందుకు ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం ఈవెంట్‌లో విజయవంతంగా పాల్గొనుట కొరకు తగిన పవర్ బ్యాకప్ మొదలైన వాటితో సాంకేతికంగా అన్ని సౌకర్యాలు కలిగివున్నట్లుగా రూఢీ చేసుకోవలెను. 6. బయానా డిపాజిట్ (EMD) RTGS/ NEFT ఫండ్ బదిలీ ద్వారా కరెంట్ ఖాతా నెం.026881300002122, బ్యాంక్ పేరు: యస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కలానగర్, గ్రేటర్ ముంబై, లబ్ధిదారుని పేరు: యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, IFSC కోడ్: YESB0000268 ద్వారా డిపాజిట్ చేయవలెను. చెక్కు/ డిమాండ్ డ్రాఫ్ట్ బయానా నిమిత్తం అంగీకరించబడదని గమనించలరు. 7. రిజర్వ్ ధరకంటే తక్కువ మరియు/ లేదా బయానా మొత్తం లేని బిడ్లు ఆమోదించబడవు. బిడ్డర్లు తమ తదుపరి బిడ్ మొత్తాన్ని రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) గుణిజాల్లో మెరుగుపరచుకోవచ్చు. 8. విజయవంతమైన బిడ్డరు గెలుపొందిన బిడ్డర్‌గా ప్రకటించిన వెంటనే బిడ్డు మొత్తం/ అమ్మకం దర (ఇంతకుముందు చెల్లించిన బయానాతో కలుపుకొని)లోని 25% చెల్లించవలెను. గెలుపొందిన బిడ్డర్ బిడ్ మొత్తం/ అమ్మకం ధరలోని మిగిలిన 75%ను గెలుపొందిన బిడ్డర్‌గా ప్రకటించిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. వర్తించు విధంగా టిడిఎస్‌కు లోబడియుండను. 9. విజయవంతమైన బిడ్డర్ పైన పేర్కొన్న విధంగా విక్రయ ధరను డిపాజిట్ చేయకపోతే బయానాతో సహా అన్ని డిపాజిట్లు తదుపరి నోటీసు లేకుండా జప్తు చేయబడినట్లు పరిగణించబడతాయి. ఏది ఏమైనప్పటికీ, బ్యాలెన్స్ 75% చెల్లింపు కోసం మరింత సహేతుకమైన వ్యవధిని పొడిగించడం బ్యాంక్ అధీకృత అధికారి యొక్క స్వంత అభీష్టానుసారం అనుమతించబడవచ్చు. 10. ప్రక్రియ ప్రకారం ఇ-వేలం ముగిసిన తర్వాత, విజయవంతం కాని బిడ్డర్ల బయానా మొత్తం వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది. 11. అధీకృత అధికారి అందించిన వివరాలు అతని/ఆమె యొక్క ఉత్తమ జ్ఞానం, నమ్మకం మరియు రికార్డుల మేరకు పేర్కొనబడ్డాయి. అధీకృత అధికారి ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా తప్పిదాలకు బాధ్యత వహించరు. 12. దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారి ఏదైనా ముందస్తు నోటీసు లేకుండా లేదా ఏవైనా కారణాలను కేటాయించకుండా ఏదైనా బిడ్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా అమ్మకాన్ని నిలిపివేయడానికి/ వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి లేదా విక్రయానికి సంబంధించిన ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి సంపూర్ణ హక్కు మరియు విచక్షణ కలిగి ఉన్నారు. 13. బిడ్డర్లు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపై ఛార్జీలు/ తాకట్టు రుణభారాల గురించి స్వయంగా విచారించాలి మరియు ఆస్తి యొక్క టైటిల్, పరిధి మరియు నాణ్యతతో సంతృప్తి చెందాలి. ఆన్‌లైన్ బిడ్‌ను సమర్పించిన తర్వాత ఛార్జీలు, తాకట్టు రుణ భారాలు మరియు ఏదైనా ఇతర విషయానికి సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 14. ఏదైనా పొరపాట్లు, బకాయిలు, పన్నులు, ఛార్జీలు చట్టబద్ధమైన లేదా ఆస్తి అమ్మకంపై స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ రుసుములతో సహా ఏదైనా కొనుగోలుదారు బాధ్యతమే భరించాలి. 15. మరిన్ని వివరాలకోసం, పైన పేర్కొన్న చిరునామాలో **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క శ్రీ ప్రవీణ్ కుమార్ తుమ్మ (మొబైల్ నెం. 7893099999), శ్రీ అజయ్ కుమార్ పున్న (మొబైల్ నెం.9908755477)** అధీకృత అధికారి వారిని సంప్రదించగలరు. 16. సేల్ సర్టిఫికెట్ మొత్తం అమ్మకానికి వచ్చిన మొత్తాన్ని రసీదు చేసిన తర్వాత జారీ చేయబడుతుంది. స్థిరాస్తి(ల) స్వాధీనం విక్రయ ధృవీకరణ పత్రం (అవసరమైనట్లయితే) యొక్క 15 రోజుల తర్వాత అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతి మరియు నిర్ధారణ తరువాత పంపిణీ చేయబడుతుంది మరియు విక్రయ ధృవీకరణ పత్రం కొనుగోలుదారు(ల) పేరున మాత్రమే జారీ చేయబడుతుంది మరియు మరే ఇతర పేరు(ల)లో జారీ చేయబడదు. 17. SARFAESI రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 ప్రకారం రుణగ్రహీత(ల)/హామీదారు(ల) దీని ద్వారా చట్టబద్ధమైన విక్రయ నోటీసు ఇవ్వబడింది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించబడిన రూల్స్/నిబంధనలకు లోబడి విక్రయం జరుగుతుంది. 18. వేలం నోటీసును బ్యాంక్ వెబ్‌సైట్‌లో చూడవచ్చును: https://theunitybank.com/regulatory-disclosures.html.

Place: TELANAGANA Date : 16.07.2025. Authorised Officer - For Unity Small Finance Bank Limited


# ముమ్మరంగా ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు



**చింతపల్లి, జులై 15(నినాదం):** మండలంలోని పాఠశాలలలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు తమ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేశాయి. మండలంలో ఉన్న పి ఆర్ టి యు, యుటిఎఫ్, తపస్,తదితర ఉపాధ్యాయ సంఘాలు పోటీపడి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుకుగా సాగిస్తున్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ అలుకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తపస్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగా తపస్ పనిచేస్తుందని మండల శాఖ అధ్యక్షుడు సొనగంటి వేణుగోపాల్,, ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్ లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నీలాంటి వెంకటేశ్వర్లు,వోలి సుధీర్ కుమార్, కొర్ర జగ్రామ్, మోతిలాల్ పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో ఘనంగా బోనాల పండుగ



**అల్వాల్, జులై 15 (నినాదం):** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్వాల్లో ప్రాంగణంలో ఉన్న మైసమ్మ అమ్మవారికి బోనమెత్తిన ఆస్పత్రి సిబ్బంది బోనాల వేడుకల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది డాక్టర్లు శ్వేత ,శైలజ, అనఘ్, సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు

## మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన



**ఆళ్లపల్లి జూలై 15 (నినాదం) :** ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలకు రక్తహీనత, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి మహిళకు హిమోగ్లోబిన్ పరీక్ష చేశారు. రక్తం తక్కువ ఉన్నవారికి పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవంత్, ఏపీఎం రామ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, పార్వతి పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ సీటుకు ప్రవీణ్ ఎంపిక



**ఆళ్లపల్లి జూలై 15 (నినాదం) :** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని చింతొని గుంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీనివాస్ రమాదేవి దంపతుల కుమారుడు ప్రవీణ్ ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి కరకగూడెంలోని జవహర్ నవోదయ విశ్వవిద్యాలయంలో సీటు సాధించారు. సీటు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయ్య, ఉపాధ్యాయులు రమేష్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాల్లో..
## ఘనంగా బోనాల పండుగ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ అని ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆచారంగా సాగుతోందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లావణ్య, గౌతమి, సంధ్యారాణి, మినాక్షి, శిరిష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే జారె పర్యటన

**దమ్మపేట, జూలై 15(నినాదం):** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణతో కలిసి నేడు మండలంలో పర్యటించనున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల పథకం కింద స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. అలాగే ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ములకలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభోత్సవం చేయనున్నారు.

## అభయ హస్తం కాలనీలో బోనాల పండుగ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని 17వ డివిజన్ అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అభయహస్తం కాలనీలో మంగళవారం బోనాల పండగ ఘనంగా నిర్వహించారు, కాలనీ ప్రజలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్, అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ద్యారంగుల కృష్ణ లు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే అభయ హస్తం కాలనీ నీ మోడల్ కాలనీగా మార్చేందుకు కృషి జరుగుతుందని, అది త్వరగా నెరవేరాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, భాస్కర్, మంజుల, కల్పన, కొమురయ్య, రామచందర్, కుటుంబ సభ్యులతో అభయ హస్తం కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై15 (నినాదం) :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాదు అడిషనల్ డీసీపీ(అడ్మిన్) బసవ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం ఏసీపీ నిజామాబాదు రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణ లో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ఐదవ టౌన్ ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో (110 పోలీస్ సిబ్బంది )కలిసి శాంతినగర్, హస్మి కాలనీ, ముజాయిద్ నగర్ కాలనీ ప్రాంతం లో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. ఈ తనిఖీలలో 62 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, 1 కారు సిజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని సీసీ కెమెరాలు 24 గంటలు నిరంతరం రక్షణగా ఉంటాయని తెలిపారు. నేరా నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని కావున ప్రజలందరూ సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం లో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు గాని స్థానిక పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

# ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్‌ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**రాణాకుర్దులో ఈత వన మాహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే**



**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 15 (నినాదం):** నిజామాబాద్ రూరల్ని యోజవర్గంలోని మోపాల్ మండలం బాడ్సి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్లను సబ్ స్టేషన్ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులోనే భాగంగా 33/11 కె.వి విద్యుత్ డిచ్పల్లి నుండి బాడ్సి గ్రామానికి కరెంటు లైన్ ను వేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరమని, పంటలకు ఎలాంటి నష్టం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ పి డి సి ఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ప్రత్యేక లైను వేయడానికి 28 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. 120 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టమని ధర్పల్లి సబ్ డివిజన్ కోసం ప్రతిపాదనలు పంపించామని, డివిజన్ ఏర్పాటు చేసుకొని, వివిధ 12 గ్రామాలకు సబ్ స్టేషన్లు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను కోరినామని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ శాఖ కు సంబంధించిన ఉద్యోగులు గతంలో కంటే ఈసారి బాగానే పనిచేశారని ఎమ్మెల్యే అభినందించారు. మోపాల్ మండలంలోని ఠాణాకుర్దు గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఏర్పాటుచేసిన ఈత వన మహెూత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమాహెూత్సవంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం పర్యావరణ సమస్య ఎదుర్కొంటుందని, భూతాపం పెరిగి వాతావరణంలో సమస్యల లోపిస్తుందని, ఇటువంటి సమస్య రాకుండా ప్రతి కుటుంబం 6 మొక్కలు నాటాలని, సంరక్షించి భావితరాలకు అందించాలని ఆయన అన్నారు. గ్రామంలో ఇల్లు లేని పేదలకు, అర్హత ఉన్నవారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కట్టిబడి ఉన్నానని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్పగంగా రెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఎన్ డి సి సి బి వైస్ చైర్మన్ నల్ల శేఖర్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ రాపల్లి రవీందర్ రమేష్ రెడ్డి,ఏ డి ఈ బాలేష్ కుమార్, ఎక్సైజ్ ఈ ఎస్ మల్లారెడ్డి, సిఐ సుస్మిత, ఎస్సై మల్లేష్, మండల అధ్యక్షులు ఎల్లోల సాయ రెడ్డి, గిరిజన కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య రెడ్డి, గంగ ప్రసాద్, అరికెల రాజారెడ్డి, జలంధర్ రెడ్డి,లింగన్న ప్రవీణ్ అధికారులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు
## నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యే



**వైరా జూలై 15 (నినాదం న్యూస్) :** వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు వేద మంత్రోత్సవాల మధ్య నీళ్లు విడుదల చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.ఈ తెలంగాణ రాష్ట్రం పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నామని ఆ ఆనందం కోసం కాంగ్రెస్ పార్టీ ఎక్కడ దాకా అయినా పోవడానికి సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మండల హెడ్ క్వార్టర్ లో నియోజకవర్గానికి తలమానికంగా ఉన్న వైరా రిజర్వాయర్ నుంచి ఆ యొక్క ఆయకట్టుకు సాగునీళ్లు విడుదల చేసి రైతుల 22 వేల ఎకరాలకు సాగునీరు అందించడం వల్ల ఎక్కడున్నా రైతులు వారి యొక్క ఆనందానికి అవధులు లేకుండా పోయాయని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలియేసినారు. ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ ఆయకట్ట రైతాంగ మొత్తం నీళ్లు విడుదల చేసిన సందర్భంగా వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, రాష్ట్ర మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పోదిల హరినాథ్, ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికే రత్నం, పమ్మి అశోక్,మట్టూరి వెంకటేశ్వరరావు,చప్పిడి వెంకటేశ్వరరావు, పణితి శ్రీను, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,వెజెండ్ల సాయి,చల్లా ప్రతిభ రెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, దర్నా రాజశేఖర్, షేక్ సైదా, నార్వనేని అశోక్, గుత్తా రామారావు, గుత్తా కళావతి, పొట్లపల్లి శ్రీను, శీలం సురేందర్ రెడ్డి, తేళ్ళురి వీరయ్య, గోసు రాధాకృష్ణ, తోటకూర నాగేశ్వరరావు, పల్లం రాజు, మోరంపూడి బాబు, పాల్గొన్నారు.


## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం) :** జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు న్యూట్రిషన్ కీట్ల పంపిణీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని రాజశ్రీ చేతుల మీదుగా మంగళవారం ఐడీవోసీ కార్యాలయం ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం నిమిత్తం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం చాలా హర్షించదగ్గ విషయమని రెడ్ క్రాస్ సభ్యులను అభినందించారు. అదేవిధంగా జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్,రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి కరిపే రవీందర్ , పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సుప్రియ, రెడ్ క్రాస్ మోపాల్ మండల చైర్మన్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,శ్యామల, నాగరాజు,లబ్ధిదారులైన క్షయ వ్యాధిగ్రస్తులు వారి సహాయకులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో
## వైభవంగా బోనాల ఉత్సవాలు

**వర్షాలు సమృద్ధిగా కురిసి జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి**
**హాజరైన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సీపీ సాయి చైతన్యలు**





**నిజామాబాద్ ప్రతినిధి,జూలై 15 (నినాదం):** ప్రతి ఆషాడమాసం లో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ లోని శ్రీశ్రీశ్రీ నవదుర్గ మాత ఆలయంలో టీఎన్జీవోస్ అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సిపి సాయి చైతన్య లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా, ఆనందోత్సవాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా సుభిక్షంగా ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. టీఎన్జీవోస్ వారు ప్రతి సంవత్సరం నవదుర్గ మాత ఆలయంలో బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని,అమ్మవారి దయతో వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, ఎలాంటి అవరోధాలు లేకుండా, సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని కోరారు. అలాగే ఇంత పెద్ద ఎత్తున టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్ కులమతాలకు అతీతంగా అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు చేయడంతో పాటు మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు అన్నీ కూడా చాలా బ్రహ్మాండంగా జరిగినవని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి, అదేవిధంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి, అదేవిధంగా కమిషనర్ ఆఫ్ పోలీసు సాయి చైతన్యకి,ముఖ్యంగా ఈ రోజు ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించడానికి ప్రతినిత్యం నా వెన్నెంటి ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర ఉద్యోగుల ప్రతినిధి, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్, టి ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్న కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి మహిళలు ప్రధాన కారణమని వారికి కూడా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, నూడా చైర్మన్ కేశవేణు,టిఎన్జీవో సెక్రటరీ నేతి కుంట శేఖర్, మహిళలు ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్నాచౌక్‌లో ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా



**నిజామాబాద్ ప్రతినిధి. జులై 15 (నినాదం) :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా రిజిస్ట్రేషన్ రిటైర్డ్ అధికారి గంటా నరేందర్ ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఇవ్వవలసిన డిఏలను, ఇవ్వకుండా, 40 సంవత్సరాలకు పైగా ప్రభుత్వానికి ,ప్రజలకు సేవ అందించిన ఉద్యోగులకు ఉచిత వైద్యాన్ని అందించే పరిస్థితి ప్రభుత్వానికి లేదని , ఇది సంక్షేమ రాజ్యం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ ధర్నాకు అధ్యక్షత వహించిన యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ పి ఆర్ సి అనేది చట్టబద్ధంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాలని కానీ ప్రభుత్వం 8 సంవత్సరాలు దాటినా దాని గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దీనికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రివిజన్ అనేది పాత పెన్షనర్లకు జరగదని చట్టం తీసుకొచ్చిందని, ఇంత దుర్మార్గమైన పనికి కేంద్ర ప్రభుత్వం పాల్పడటం శోచనీయమని అన్నారు.నగదు రహిత వైద్యం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించాలని నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెటింగ్, లైబ్రరీ, కార్పొరేషన్లకి సంబంధించిన రిటైర్డ్ ఉద్యోగులకు ట్రెజరీ నుండి పెన్షన్ చెల్లించాలని మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు బన్సీలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లావు వీరయ్య, పురుషోత్తం, వెంకట్రావు, బాబా గౌడ్, సాంబ శివరావు , శ్రీధర్, శంతన్, తదితరులు పాల్గొన్నారు. సిర్ప లింగయ్య,ఆలపించిన పాటలు అందరినీ అలరించాయి. తదనంతరం జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన మెమొరండాన్ని సమర్పించారు.

## ఖమ్మం నియోజకవర్గం బీసీ నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం,జులై 15(నినాదం):** హైదరాబాద్ ఇందిరా పార్క్ నందు చేపట్టిన (వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక) నిర్వహించిన చలో హైద్రాబాద్ బీసీ ల మహా ధర్నా కార్యక్రమానికి ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు. మంగళవారం బంజారాహిల్స్ నందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని వారి నివాసం నందు కలిసి వారి ఆరోగ్య యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అజయ్ కుమార్ ఇంటివద్ద నాయకులకు భోజన ఏర్పాట్లు చేయగా భోజనం చేసిన అనంతరం అజయ్ కుమార్ తో సమావేశమయ్యారు. స్థానిక సంస్థలలో 42 % బీసీ రిజ్వేషన్ చట్టబద్ధత కల్పించాలని, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని పువ్వాడ నాయకులకు దిశనిర్దేశం చేసారు. బీసీలకు 42% రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించే వరకు అన్ని మండలాల వారిగా సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే వరకు బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు పోరాడాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ,ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు కూరాకుల వలరాజు,శీలంశెట్టి వీరభద్రం,మాటేటి నాగేశ్వరరావు,తోట వీరభద్రం, నాయకులు అమరగాని వెంకన్న, ఎంబీసీ నాయకురాలు షకీనా, కనకం భద్రయ్య,ఎర్రా అప్పారావు, పత్తిపాక రమేష్,పిన్ని కోటేశ్వరరావు, దొంతు సత్యనారాయణ,శ్రీనివాస్,యాస రామారావు,మాటేటి కిరణ్, శేషు,రాంబాబు,మారగని సుదర్శన్, కోటయ్య,కొమరయ్య, వీరేందర్ సూత్రాల శ్రీను, నగేష్,రవి తదితరులు పాల్గొన్నారు.


# దేశానికి గేమ్ ఛేంజర్‌గా పివి ఆర్థిక సంస్కరణలు

**దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు భారత్ గతిని మార్చాయి**

**బహుభాషావేత్తయే కాకుండా గొప్పరాజనీతిజ్ఞుడు**

**పివి కృషితోనే దేశంలో ఐటి విప్లవం సాధ్యమయ్యింది**

**పివి ఆర్థిక విధానాలపై చంద్రబాబు ప్రశంసలు**



**న్యూఢిల్లీ, జూలై 15(నినాదం):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పీవీ తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పీవీయేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆఫ్ ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ- ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయి కొనసాగించారు. వాజ్‌పేయి హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత మట్టి బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ, ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్ధాంతం చేస్తున్నాం అని విమర్శించారు.. ఎంతో సంయమనం, ఆలోచనాత్మకమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు.. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు- 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు- పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు.. 1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలు ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది.. 2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు- 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు- 108 మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలును హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీను షేక్ (రుణగ్రహీత), 2. శ్రీ రంజాన్ బి షేక్ (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం.6-112-365, రాజీవ్ గాంధీ కాలనీ, నాదెండ్ల, గణపవరం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522619. రుణం నెం. AP/VWD/VJDA/A000000819. | 26-03-2025 Rs.6,32,557/- | 09-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, గణపవరం గ్రామం, డి.నెం. 151లో, 95.33 చదరపు గజాల స్థలం మరియు 240 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు. సరిహద్దులు: డోర్ నెం. 6-122-302. తూర్పు: పటాన్ రఫీ సైట్ - 33 అడుగులు, దక్షిణం: గుర్రం బుజ్జి ఇల్లు- 26 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్- 33 అడుగులు, ఉత్తరం: పుల్లగూర రమేష్ ఇల్లు - 26 అడుగులు. | | |
| 2 | 1. శ్రీ దేవరాజ్ మైలా (రుణగ్రహీత), 2. శ్రీమతి కుమారి మైలా, (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 11-396/2, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, ఈస్ట్ క్రిస్టియన్ పేట, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522616. రుణం నెం. AP/VWD/VJDA/A000000804. | 25-03-2025 Rs.9,85,039/- | 09-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్, జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం. 45/ఎసిలో 52.77 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం డోర్ నంబర్: 11-396. సరిహద్దులు: తూర్పు: మైలా రవితేజ సైట్ - 23.9 అడుగులు, దక్షిణం: జొన్నలగడ్డ బాలయ్య ఆస్తి - 20 అడుగులు, పశ్చిమం: మున్సిపల్ బజార్ - 23.9 అడుగులు, ఉత్తరం: వేపూరి అంకమ్మ రావు, ఎం. కుమారి, ఎం. రాజ శేఖర్, మైలా రవితేజ, మైలా గణేష్, మైలా రాజేష్ లకు వదిలివేయబడిన 4.6 అడుగుల వెడల్పు గల్లీ. అక్కడ 380 చదరపు అడుగుల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు నిర్మాణంలో ఉంది. | | |
| 3 | 1. శ్రీ విజయ కుమారి రాయ్, 2. శ్రీ థామస్ రాయ్, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 5-133/2, ఎస్ సి కాలనీ, తిమ్మపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522233. రుణం నెం: AP/VWD/VJDA/A000000447. | 21-03-2025 Rs.6,35,842/- | 09-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, యడ్లపూడు మండలం, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురంశివారు, డి.నెం. 261/ఎలో ఉన్న పాత డోర్ నెం. 5-70/2, నూతన డోర్ నెం. 6-85, అస్సెస్‌మెంట్ నెం. 332లో 217.8 చ.గ.లు లేదా 182.08 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత (రాయ్‌థామస్) యొక్క మిగిలిన స్థలం - 31'7, దక్షిణం: వసంత కంపెనీకి చెందిన భూమి -32', పశ్చిమం: పుల్లగుర మరియు దాసుకు చెందిన ఇల్లు - 31'7, ఉత్తరం: బజార్ (రోడ్డు) - 62'. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 16-07-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# నదుల అనుసంధానానికి ఆద్యులు కెఎల్ రావు

**ఆయన మార్గాన్ని అనుసరిస్తున్న చంద్రబాబు**

**కెఎల్ రావు జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల**



**విజయవాడ,జూలై15(నినాదం):** ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు.కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, హిరాకుడ్ సహా దేశంలో అత్యంత భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కేఎల్ రావు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రఖ్యాత ఇంజినీర్ కేఎల్ రావు తెలుగువారు కావడం గర్వకారణమని కొనియాడారు. ప్రఖ్యాత ఇంజినీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి మంత్రి నిమ్మల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరవుతో వచ్చే దుర్భిక్ష పరిస్థితులు పారద్రోలాలంటే నదుల అనుసందానమే మార్గమని స్పష్టం చేశారు. ఏటా 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి పోకుండా పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నిర్మిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. ప్రశ్నార్థకమైన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని అన్నారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్ తిచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టిసీమ కాదు.. వట్టిసీమ అని గతంలో శాసనసభలో జగన్ అవహేళన చేశారని.. చంద్రబాబు కృషి పట్టు-దలతో పట్టిసీమ పూర్తి చేయడంతో కృష్ణాడెల్టా సస్యశ్యామలం అవుతోందని వెల్లడిరచారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాలో వర్షాలు ఆశించినంతగా కురవలేదన్నారు. ఎగువ ప్రాజెక్టులు నిండకపోయినా పట్టిసీమ నీరుతో కృష్ణా డెల్టా కళకళలాడుతోందని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీలం రంగులో ప్రవహించే కృష్ణమ్మ .. గోదారమ్మ కలవడంతో ఎరుపురంగు పులుముకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస నిర్వహణ లేకపోవడంతోనే గతంలో పులిచింతల గేట్లు- కొట్టు-కుపోయాయని వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్వహణ, మరమ్మతులకు నిధులిచ్చామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ఒళ్లు దగ్గర పెట్టు-కుని పనిచేస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో ఉత్తరాంధ్రకు పోలవరం ద్వారా నీరు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. హంద్రీనీవా ప్రవాహం 2100 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కుల ప్రవాహం పెంచేలా ఏడాదిలోనే కాలువలు వెడల్పు చేశామన్నారు. స్ఫూర్తి నిచ్చేలా పనిచేయడమే కెఎల్ రావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

**జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం**

**పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ**

**అమరావతి,జూలై15(నినాదం):** భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది..హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కల్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది. హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కల్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కల్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..

## చేపల వేటలో శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,జూలై15(నినాదం):** బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాధాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశము ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదస్తూరి లేదా -టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

## వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

**-ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ**

**అమరావతి,జూలై15(నినాదం):** మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఐడీ తెలిపింది. తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్ పై కీలక నిర్ణయం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## యూట్యూబ్ శిక్షణతో బైకు దొంగతనాలు

**ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల అరెస్ట్**

**ఒంగోలు,జూలై15(నినాదం):** యూట్యూబ్ చూసి బుల్లెట్ బైక్‌ల తాళాలు ఎలా తీయాలో నేర్చుకొని దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను బాపట్ల జిల్లా అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు. జల్సాలకు అలవాటు పడ్డ వీరు దొంగతనాలకు అలవాటు పడ్డారు. వీరిలో ఆరుగురు నిందితులు ఒంగోలులో, మరొకరు కందుకూరులో బీటెక్ చదువుతున్నట్లు- గుర్తించారు. ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు 16 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీని దొంగిలించినట్లు- దర్యాప్తులో తేలింది. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా ఉన్నట్లు- పోలీసులు అంచనా వేశారు. బుల్లెట్ వాహనాలు చోరీకి గురయ్యాయని అద్దంకిలో 9 కేసులు, నరసరావుపేటలో 1, మద్దిపాడులో 1, చిలకలూరిపేటలో 2, జె.పొంగులూరులో 2 కేసులు నమోదయ్యాయి. కేవలం బుల్లెట్ వాహనాలే దొంగతనానికి గురవడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తీవ్రంగా పరిగణించారు. అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. అద్దంకి పట్టణానికి సమీపంలో పార్కు చేసిన 16 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో పోలీసుల బృందం గుర్తించి స్వాధీనం చేసుకుంది. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

## పర్యాటకంగా పోలవరం, కొల్లేరు అభివృద్ధి: నాదెండ్ల

**ఏలూరు,జూలై15(నినాదం):** ఏలూరు జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయని, మౌలిక వసతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంజాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పోలవరం, కొల్లేరును పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందన్నారు. జిల్లాల్లో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి


**నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి**

**కడప,జూలై15(నినాదం):** స్థానిక వనరులతో పరిశ్రమలు స్థాపిస్తే తప్ప దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు విషయంలో మరోమారు ఆలోచన చేయాల్సిఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలించకుండా అడ్డుకోవాలి. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం చేయాల్సిన అవసరం ఉంది. ఇంకా కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థగతంలోనే నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు.

కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదని స్థానిక లెఫ్ట్ నేతలు వాదిస్తున్నారు.

# మాకొద్దీ తెల్లదొరతనమంటూ..నినదించిన కవి

**జాతీయకవి గరిమెళ్ల సత్యనారాయణ**



**శ్రీకాకుళం,జూలై15(నినాదం):** మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. గరిమెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు. దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటీష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమ నించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసారానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్య్రానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు. 1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్య్ర సమరంలో చేసిన సేవలకు గుర్తుగా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## స్త్రీజనోద్ధరణ

# పోరాట యోధురాలు

**నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి**



**కాకినాడ,జూలై15 (నినాదం):** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్య్ర సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండి ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు.అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, ఆస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

# ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసే లక్ష్యం

**వ్యాపార నైపుణ్యాలు వెలికితీసి ప్రోత్సహిస్తాం**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్**

**అమరావతి,జూలై15(నినాదం):**మహిళలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారు గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లైవ్లీ హుడ్స్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంను తాడేపల్లిలోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారిలో దాగున్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి వారిని బలమైన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని చిన్న చిన్న వ్యాపార సంస్థలు నెలకొల్పి అంచెలంచెలుగా రూ. కోటి టర్నోవర్ సాధించే సంస్థలుగా రూపాంతరం చెందేలా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమం ద్వారా ఈ ఏడాదిలో రాష్ట్ర మంతా ఆడిట్ నిర్వహించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సురేష్ కుమార్ అన్నారు. మహిళలు చాలా మంది ఆడిట్ లో పాల్గొంటే తమ కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందవన్న అపోహ లో ఉన్నారని, అది వాస్తవం కాదని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పేదరికాన్ని శాశ్వతంగా దూరం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. నేడు మన సొసైటీలో ఎన్నో విధాలుగా ఆదాయం పొందే మార్గాలు ఉన్నాయని, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్న సంకల్పం ఉండాలన్నారు. ఉదాహరణకు కుకింగ్, వివిధ అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు సైతం ఆదాయాన్ని సమకూర్చుతాయన్నారు. మన గ్రామంలో, మన పట్టణంలోనే సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై శిక్షణ పొంది ఆదాయం ఆర్జించవచ్చున్నారు. మెప్మా ఎండీ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారిని సంఘంలో ఒక గుర్తింపు కలిగిన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా సిబ్బంది శక్తి వంచన లేకుండ పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రుణాలు ఇప్పించడంతో బాధ్యత తీరిపోయిందనుకోకూడదని, వారి వ్యాపార ఉన్నతికి తమ వంతు సలహాలు, సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి కార్పొరేషన్ లలో రఊఆ ఆడిట్ చివరి దశకు వచ్చిందని, మిగిలిన 14 కార్పొరేషన్ లలో కూడా ఆడిట్ ను త్వరలోనే నిర్వహిస్తామని, అటు-పై మున్సిపాల్టీలు, నగర పంచాయితీలలో దశల వారీగా నిర్వహిస్తామన్నారు. ఆడిట్ అంటే వ్యాపారంలో ఉన్న మహిళలకు మరింత మెళుకువలు అందించడం, వారిని ప్రోత్సహించడం వంటివి ఉంటాయని వివరించారు. మెప్మా సిబ్బంది సాధించిన విజయాలను మెమోంటల రూపంలో సంతృప్తి పడరాదని, మహిళా వ్యాపారవేత్తలు సమర్థవంతంగా తమ వ్యాపారాలను నిర్వహించేలా వారికి వెన్నుదన్నుగా నిలచినప్పుడే సంతృప్తి చెందాలని కోరారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని వ్యాపారాన్ని ప్రారంభించి అభివృద్ధిలోకి వచ్చిన పలువురు మహిళా వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన దీప్తి రెడ్డి వ్యాపార విస్తరణలో తన అభివృద్ధిని వివరిస్తూ డ్వాక్రా రుణం రూ. 2లక్షలతో బొటిక్ ను ప్రారంభించానని ఇప్పుడు 12 మందికి తానే ఉపాధి చూపించగలుగుతున్నానని, దాదాపు నెలకు రూ. 5లక్షలు సిబ్బందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరుకున్నానని గర్వంగా తెలిపారు. అలాగే విజయవాడకు చెందిన మరో వ్యాపారవేత్త రమాదేవి మాట్లాడుతూ సెమీ కుకింగ్ చపాతి పరిశ్రమ స్థాపించి నెలకు స్థిర ఆదాయం పొందుతున్నానని సంతోషం వెలిబుచ్చారు. విజయవాడకు చెందిన మరో మహిళా వ్యాపారవేత్త హైమా మాట్లాడుతూ చీరల మాన్యూఫాక్చరింగ్ యూనిట్ ను డ్వాక్రా రుణం రూ. 60వేలతో ప్రారంభించానని ఇప్పుడు రూ. 3కోట్ల టర్నోవర్ కు చేరుకున్నానని వివరించారు.ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ శ్రీ వినోద్ కుమార్, భారత ఎస్ఎంఈ ఫోరం డైరెక్టర్ జనరల్ శ్రీమతి సుష్మ మోర్తానియా, మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ నాగ వేంకటేశ్వరరావు కోటిపల్లి గారు అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లు,. పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు... స్థానిక ఎన్నికల సమరం !

ఎడిటోరియల్

బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బీసీల ఉద్యమాన్ని నెత్తికెత్తుకుని క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కేవలం తన ప్రయత్నాలు జెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్ల అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిజం కాంగ్రెస్ రాగానే అందుకుంది ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస్ దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండాగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినెట్‌లో ఆర్డినెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయితీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహం అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటంతో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేసేందుకు మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయితీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బిఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధత ప్రత్యేకించి ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించారు. బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపీని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బీసీ రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బీజేపీలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

# స్వాతంత్రోద్యమ గ్రాండ్ ఓల్డ్ లేడీ అరుణా అసఫ్ అలీ

## అరుణా అసఫ్ అలీ జయంతి

భారత స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధించిన 'గ్రాండ్ ఓల్డ్ లేడీ' గా పేరు కెక్కిన అరుణ అసఫ్ అలీ (జూలై 16, 1909 – జూలై 29, 1996) ప్రసిద్ధ భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర మరవని గొప్ప నాయకురాలు. 1942లో గాంధీజీ జైలుకెళ్లినప్పుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఆమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది.

అరుణా గంగూలీ, హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రహ్మసమాజ కుటుంబంలో జన్మించింది. ఈమె విద్యాభ్యాసం లాహోరు, నైనితాల్‌లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేసింది. దేశంలోని అప్పటి పరిస్థితుల్లో అది ఒక మహిళకు గొప్ప ఘనతే. ఆమె కలకత్తాలోని గోఖలే స్మారక పాఠశాలలో బోధించింది. అరుణకు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయ మేర్పడింది. ఆ పరిచయం పెళ్లికి దారి తీసింది. అరుణ తల్లితండ్రులు మతాలు వేరు (తల్లి హిందూ, తండ్రి ముస్లిం), వయోభేదము (అరుణకి వయసులో 20 ఏళ్లకి పైగా తేడా) ఎక్కువన్న భావనతో ఆ పెళ్లిని వ్యతిరేకించినా 1928లో అరుణ, అసఫ్ అలీని వివాహమాడింది.

అరుణ తండ్రి ఉపేంద్రనాథ్ గంగూలీ తూర్పు బెంగాల్లోని బరిసాల్ జిల్లాకు చెందినవాడు. సంయుక్త రాష్ట్రాల్లో (యునైటెడ్ ప్రావిన్స్)లో స్థిరపడ్డాడు. ఆయన ఒక రెస్టారెంటు యజమాని, సాహసికుడు. ఆమె తల్లి అంబాలికా దేవి, అనేక హృద్యమైన బ్రహ్మసమాజ ప్రార్థనాగీతాలు రచించిన ప్రముఖ బ్రహ్మ నాయకుడు త్రైలోక్యనాథ్ సన్యాల్ కూతురు. ఉపేంద్రనాథ్ గంగూలీ యొక్క చిన్న తమ్ముడు ధీరేంద్రనాథ్ గంగూలీ తొలితరం భారతీయ సినిమా దర్శకుడు. మరో సోదరుడు నాగేంద్రనాథ్, ఒక మృత్తికా జీవశాస్త్రజ్ఞుడు, రవీంద్రనాథ్ టాగూర్ ఏకైక కుమార్తె మీరా దేవిని పెళ్లి చేసుకున్నాడు. కానీ, కొన్నాళ్ల తర్వాత వాళ్లు విడిపోయారు. అరుణ సోదరి, పూర్ణిమా బెనర్జీ భారత రాజ్యాంగ సభలో సభ్యురాలు.



వివాహము తర్వాత అరుణ భారత జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలక సభ్యురాలై ఉప్పు సత్యాగ్రహములో నిర్వహించిన బహిరంగ ప్రదర్శనలలోపాల్గొన్నది. ఆమెను దేశది మ్మరి అనే అభియోగము మోపి అరెస్టు చేశారు. రాజకీయ ఖైదీలందరి విడుదలకు తోడ్పడిన గాంధీ – ఇర్వింగ్ ఒప్పందముతో 1931లో ఆమెను విడుదల చేయలేదు. అరుణతో పాటు ఖైదులో ఉన్న ఇతర మహిళా ఖైదీలు అరుణను విడుదల చేసేవరకు జైలును వదిలి వెళ్ళేది లేదని పట్టుబట్టారు. మహాత్మా గాంధీ కలుగ జేసుకోవటంతో కానీ వీరు తమ పట్టును సడలించలేదు. ఆ తరువాత ప్రజా ఆందోళన వలన ఈమెను విడుదల చేశారు.

1932లో తీహార్ జైల్లో రాజకీయ ఖైదీగా ఉండగా అరుణ జైల్లో రాజకీయ ఖైదీల పట్ల చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష నిర్వహించింది. ఆమె ప్రయత్నం ఫలితంగా తీహార్ జైల్లో రాజకీయ ఖైదీల పరిస్థితి మెరుగైంది. కానీ ఆమెను అంబాలా జైలుకు తరలించి ఒంటరి ఖైదులో ఉంచారు. జైలునుండి విడుదలైన తర్వాత ఆమె రాజకీయాలలో పాల్గొనలేదు. ?

ఆమె 1996, జూలై 29న 87వ ఏట తనువు చాలించారు. 1987లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం, 1996లో భారతరత్న (మరణానంతరం) ఆమెను వరించాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# కొత్తపుంతలు తొక్కుతున్న కృత్రిమ మేధ సాంకేతికత

## (16 జూలై "కృత్రిమ మేధ ప్రశంస దినోత్సవం" సందర్భంగా)

ఒక ఎలక్ట్రానిక్ ఉపకరణం మానవున్ని అనుకరించడం, నేర్చుకోవడం, నిర్ణయాలను తీసుకోవడం లాంటి విధులను నిర్వహించడాన్ని "కృత్రిమ మేధ (ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)" చెప్పవచ్చు. నేడు ఏఐ రంగం ఒక టెక్నాలజీ అభివృద్ధే కాదని, రానున్న తరాలకు అది ఓ విప్లవంగా మానవ జీవితాలను ప్రభావితం చేయనుందని తెలుసుకోవాలి. గత కొన్ని దశాబ్దాలుగా ఏఐ ప్రారంభ స్థాయి నుంచి నేడు భాషలను తర్జుమా చేయడం, ముఖాలను గుర్తించడం, వేలి ముద్రలకు పసిగట్టడం, వాహనాలను ఆటోమెటిక్‌గా నడపడం, రోగాలను నిర్ధారణ చేయడం, చికిత్సతో పాటు రోబోటిక్ సర్జరీలు చేయడం లాంటి పనులను చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. 2021లో ఏఐ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఏ. ఐ. హార్ట్ అను శాస్త్రజ్ఞుడు ప్రతి ఏట 16 జూలై రోజున "ఏఐ ప్రశంస దినోత్సవం" నిర్వహించికోవాలని ప్రపంచ మానవాళికా సందేశం ఇవ్వడంతో అది ఒక సాంప్రదాయంగా ప్రపంచ దేశాలు జరుపుకోవడం కొనసాగుతున్నది.

**నిత్య జీవితంలో ఏఐ ప్రయోజనాలు:**

మానవాళి జీవనశైలిలా ఏఐ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరుచుకున్నది. నేడు వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణ, చికిత్స,



సర్జరీ లాంటి ప్రయోజనాలను కలిగి ఉన్నది. రవాణా రంగంలో ట్రాఫిక్ నియంత్రణ, ఆటోమెటిక్ వాహనాల రూపకల్పన లాంటివని జరుగుతున్నాయి. విద్యారంగంలో నూతన ఆకర్షణీయ బోధనా పద్ధతులు, ట్యూటర్ విధులను ఏఐ సుసాధ్యం చేస్తున్నది. వినియోగదారుల సేవల్లో చాట్‌బాట్, వర్చువల్ ఏజెంట్స్ లాంటి విధులు నిర్వహించడంలో ఏఐ సఫలం అవుతున్నది. పర్యావరణ పరిరక్షణలో వాతావరణ నమూనాలు, శక్తి నియంత్రణ లాంటి పలు విధులను ఏఐ నిర్వహిస్తున్నది. వీటితో పాటు వినోదం, బ్యాంకింగ్, టెలీకమ్యూనికేషన్స్, ఏటి, ఆటోమొబైల్స్, గృహ విధులు లాంటి అనేక ప్రయోజనాలను ఏఐ కలిగి ఉన్నదని మన అనుభవం చెబుతున్నది. ఏఐ రంగం వరంగానే కాకుండా శాపంగా పలు నష్టాలను కూడా చూపుతోంది. పలు అనైతిక సమస్యలు, వ్యక్తిగత డాటా దుర్వినియోగాలు, ఉద్యోగాల్లో కోతలు, ఇతర పలు లోపాలను కలిగి ఉండడంతో కొంత జాగ్రత్త వహించాల్సి వస్తున్నది.


భారత్‌లో ఏఐ రంగం వేగంగా వినియోగపడుతూ, పలు విజయాలను నమోదు చేసుకున్నప్పటికీ ఇతర అభివృద్ధి చెందిన దేశాల టెక్నాలజీలతో పోల్చితే కొంత మందగమనం జరుగుతున్నట్లు అర్థం అవుతున్నది. ఏఐ విసురుతున్న పలు సవాళ్లను అధిగమిస్తూ రానున్న రోజుల్లో ఈ రంగంలో భారత్ పటిష్టమైన అడుగులు వేయాలని కోరుకుందాం. ఏఐ ప్రశంస దినం వేదికగా ఏఐ అనువర్తనాలను వివరించడం, చర్చలు నిర్వహించడం, ఏఐ ప్రాజెక్టులను ప్రదర్శించడం, ఏఐ పరిశోధకులను గుర్తించి ప్రశంసించడం, నైతికతను కాపాడడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఏఐ విప్లవం చూపిన బాటలో నడుస్తూ, ఏఐ టూల్స్‌ను మానవాళి శ్రేయస్సుకు వాడుకోవడం, భారతంలో మరో తరం ఏఐ విప్లవానికి నాంది పలకడం లాంటివి జరగాలని కోరుకుందాం, మానవుడి మేధస్సుకా ఏఐ సరి సమానం కాదని కూడా నమ్ముదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మాకొద్దీ తెల్లదొరతనమంటూ.. నినదించిన కవి

## జాతీయకవి గరిమెళ్ల సత్యనారాయణ

**శ్రీకాకుళం,(నినాదం):** మాకొద్దీ తెల్లదొరతనం టూ..' గేయం రాసి పాడి నాటి ఉద్య మకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగె త్తించడమే కాకుండా వారి ఆగ్ర హానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. గరి మెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనె పాడులో 1893 జూలై 14న జన్మించారు.



దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకా కుళం జిల్లా కీర్తిని ఇనుమడిం పజేసిన జాతీయ గేయకవి, గరి మెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశిం చారు.'మా కొద్దీ తెల్లదొర తన మూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటీష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమ నించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటన రసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసా రానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు.. స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరత నము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరిం చలేదు.1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలకు గుర్తుగా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# స్త్రీజనోద్ధరణ పోరాట యోధురాలు

## నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి

**కాకినాడ,జూలై15(ఆర్ఎన్ఎ):** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధురాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు.అందరూ మనిషులుగానే



పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించి నపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.



# పాముకాటు పట్ల అవగాహన అవసరం

## నేడు ప్రపంచ పాముల దినోత్సవం

పాములు క్రెటేషియస్ కాలం అనగా 150 మిలియన్ సంవత్సరాల పూర్వం బల్లుల నుండి పరిణామం చెందినట్లు భావిస్తారు. సర్పాలకు సంబంధించిన విజ్ఞానాన్ని 'సర్పెంటాలజీ' లేదా 'ఒఫియాలజీ' అంటారు. ప్రతి సంవత్సరం జూలై 16న ప్రపంచ పాముల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశంలో, హిందువులు పాముల్ని నాగ దేవతలుగా పుజిస్తారు. పాములు లేదా సర్పాలు పొడవుగా, పొలుసులు కలిగి, కాళ్లులేని, భూచరాలైన సరీసృపాలు. ఇంతవరకు పాములలో 2,900 జాతులను గుర్తించారు. ఇవి అంటార్కిటికాలో మినహా ప్రపంచ మంతటా విస్తరించి ఉన్నాయి. ఇందులో చాలా వరకు విషపూరితం కావు. మొత్తం ఇరవై కుటుంబాలలో మూడింటికి చెందినవి మాత్రమే హానికరమైనవి. పాములకు చెవులు ఉండవు.



భారతదేశంలో అనేక రకాల పాములు ఉన్నా వాటిలో విషపూరిత మయినవి కొన్ని మాత్రమే. ముఖ్యంగా నాగుపాము, రక్త పింజరి, కట్లపాము, రాచనాగులలో విషం ఎక్కువగా ఉంటుంది.

ప్రపంచ వ్యాప్తంగా 'ప్రతి సంవత్సరం 50 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పాటుకాటుకు గురవుతున్నారు. 50వేల మంది మనుషులు పాము కాటు మూలంగా చనిపోతున్నారని అంచనా. ప్రపంచంలో ఒక్క ఐర్లాండ్ దేశంలో మాత్రమే పాములు లేవు. మిగిలిన అన్ని ప్రాంతాల్లో 3 వేల జాతుల పాములున్నాయి. మన దేశంలో ఉన్న 250 జాతులలో 52 విష సర్పాలు. అమెరికా, ఆస్టేలియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో పాము కాటు మరణాలు పదుల సంఖ్యల్లో ఉంటున్నాయి. అతి పొడవైన పాము...అనకొండ, దక్షిణ అమెరికాలోని అనకొండ పొడవు రమారమి 5.5 మీటర్లు. (18 అడుగులు). అతి చిన్న పాము త్రెడ్ పాము...పొడవు 11 సె.మీ. (4.4 అంగుళాలు). వెస్ట్ ఇండీస్ లో కనబడుతుంది. అతి పొడుగాటి కోరలు గల పాము గబూన్ వైపర్... వీటి కోరలు 5 సె.మీ. (2 అంగుళాలు) కంటే ఎక్కువ. అత్యధిక వేగంతో ప్రాకే పాము... ఇది గంటకు 19 కి.మీ. (12 మైళ్ళు) వేగంతో ప్రయాణిస్తుంది. పాములు పూర్తిగా మాంసాహారులు. ఈ పరభక్షకాలు ఎక్కువగా బల్లులు, చిన్న పాములు, జంతువులు, పక్షులు, గుడ్లు, చేపలు, కీటకాలు భుజిస్తాయి. కొన్ని దేశాలలో పాముల్ని ఆహారంగా తింటారు.

పాము కాటు వేయటం ద్వారా తన కోరలతో ఏర్పరచిన గాయాన్ని పాముకాటు అంటారు. పాముకాటు విషపూరిత మైనది. అయితే పాము జాతుల యొక్క అధిక భాగం విషపూరితం కానివి ఉన్నాయి. సాధారణంగా ఇవి విషంతో కంటే అదుముట ద్వారా వేటాడిన ఆహారాన్ని చంపుతాయి, విష పూరిత పాములు అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోను కనబడతాయి. పాములు తరచుగా వేట పద్ధతిగా వాటి ఆహారాన్ని కరుస్తాయి, కానీ ఇతర ప్రాణుల నుంచి రక్షించుకునేందుకు తమను వేటాడే వాటిని కూడా కరుస్తాయి.

అన్ని పాముకాట్ల యొక్క అత్యంత సాధారణ లక్షణాలు అధిక భయం, కలవరం, మానసిక అస్థిరత్వం, ఈ లక్షణాలు వికారం, వాంతులు, అతిసారం, తల తిరుగుట, మూర్ఛ, గుండె వేగంగా కొట్టుకోవడం, చల్లని, తడి గల చర్మం వంటి వాటికి కారణం కావచ్చు.

పాము కాటుకు గురైన రోగికి ముందు ధైర్యం చెప్పాలి. విషసర్పం కాటుకు గురైనప్పుడు నోటివెంట నురుగు, చూపు రెండు దృశ్యాలు కనిపించడం, తలనొప్పి, తల తిరుగుడు వం టి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ప్రి పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీ వెనమ్ డోసు ఇవ్వాలి. చాలా ప్రాంతాల్లో పాము కాటు విషానికి సరైన విరుగుడు చికిత్స అందుబాటులో లేకే బాధితులు పెరుగుతున్నారు.

వ్యక్తిని ప్రశాంతంగా ఉంచాలి. తీవ్రమైన ఒత్తిడి చర్యల వలన రక్త ప్రవాహం పెరుగుతుంది, వ్యక్తి దెబ్బతినే ప్రమాదం ఉంది. గాయపడిన వ్యక్తి భయాందోళనలకు, కలవర పాటుకు గురి కాకుండా సానుకూలంగా ధైర్యం చెప్పాలి.

రవాణా ఏర్పాట్ల కోసం, సమీపం లోని ఆసుపత్రి అత్యవసర గది కోసం "కాల్ ఫర్ హెల్ప్"కు ఫోన్ చేయాలి. సాధారణంగా అన్ని ప్రాంతాల ఆసుపత్రులలో తరచుగా పాము విషానికి విరుగుడు మందు ఉంటుంది.

గుండె, శరీరం యొక్క ఇతర అవయవాలకు పాముకాటుకు గురైన అంగం నుండి రక్త సరఫరాను తగ్గించేందుకు పాముకాటుకు గురైన అవయవము గుండె స్థాయికి క్రింద ప్రయోజనాత్మక స్థానంలో ఉంచేందుకు కచ్చితంగా ప్రయత్నించాలి. అమెరికన్ మెడికల్ అసోసియేషన్, అమెరికన్ రెడ్ క్రాస్ సహా అనేక సంస్థలు పాముకాటును సబ్బు, నీటితో శుభ్రం చేయ వచ్చునని సిఫార్సు చేశాయి.

పాముకాటుకు గురైన వ్యక్తికి తినేందుకు లేదా తాగేందుకు ఏమీ ఇవ్వకూడదు. ముఖ్యంగా వినిమయ మద్యం ముఖ్యమైనది. ఇది ఉద్రేకాన్ని పెంచి విషాన్ని రక్తనాళాలలో వేగంగా కలిసేలా చేస్తుంది. ప్రత్యేకంగా వైద్యుని ఆధ్వర్యంలో మినహా ఉత్ప్రేరకాలు లేదా నొప్పి మందులు ఇవ్వకూడదు. కాటుకు గురైన అవయవమును బిగుతుగా చేసి వాపుకు గురి చేయగల వస్తువులను లేదా దుస్తులను తొలగించాలి (వలయాలు, కంకణాలు, గడియారాలు, పాదరక్షలు, మొదలైనవి).

సాధ్యమైనంత వరకు వ్యక్తిని మాట్లాడకుండా నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉంచండి.

కరచిన చోట కోయ కూడదు.

పాము కరచిన చోట ఉన్న గాయంపై ఒక సిరంజిని ఉంచి వాక్యూం పద్ధతి ద్వారా ఆ గాయం నుంచి రక్తాన్ని పీల్చేలా చేసి విషాన్ని తొలగించు కోవాలి.. పాము కరచిన వెంటనే సిరంజి ద్వారా విషాన్ని తొలగించి నట్లయితే గండం గట్టెక్కినట్లే.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

ముంబై,((నానదం): టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల



తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది.



దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి–పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500–600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0–96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# బోడకాకర కూర తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



బోడ కాకరకాయ చూడటానికి గుండ్రంగా, ఆకుపచ్చగా, దానిపైన సుతిమెత్తని పిలకలతో ఉంటుంది. ఈ బోడ కాకరకాయలతో కూర వండితే వచ్చే రుచి గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకరకాయ కూరతో రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా వానాకాలం లో బోడకాకర కాయ కూర తినడంవల్ల ఆరోగ్యపరమైన లాభాలు చాలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. బోడ కాకరకాయను ఆరోగ్యపరంగా ఉత్తమమైన కూరగాయల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఎందుకంటే చికెన్, మటన్ లాంటి మాంసాహారాల్లో కూడా లభించని పోషకాలు బోడకాకరకాయలో లభిస్తాయి. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఈ పోషకాల మోతాదు ఎక్కువ. అందుకే వర్షాకాలంలో బోడ కాకర తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్‌లు దరిచేరవట. బోడకాకరలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్‌లో బోడకాకరను చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు. బోడ కాకరలో ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్ లాంటివి ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా బోడకాకరను తినాలని అంటారు. డయాబెటిస్ ఉన్నవారు కూడా వర్షాకాలంలో బోడ కాకరకాయ తినడంవల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బోడకాకరలో గ్లైసెమిక్ తక్కువగా ఉండటంవల్ల మధుమేహులకు మేలు చేస్తుంది. బోడకాకరలో విటమిన్ సీ కూడా పుష్కలంగా ఉంటుంది. అదేవిధంగా ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్పరస్ లాంటి వాటిని ఎక్కువ మోతాదులో కలిగి ఉంటుంది. అందుకే బోడ కాకరను తరచూ తినడంవల్ల క్యాన్సర్ లాంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. అంతేగాక బోడకాకర రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. గుండె సమస్యలను కూడా దరిచేరనివ్వదు. బోడ కాకరలో విటమిన్ సీతోపాటు కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది. దాంతో ఇది ఎముకల బలోపేతానికి బాగా పనిచేస్తుంది. బోడకాకరను వర్షాకాలంలో తినడంవల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ లాంటి వాటి నుంచి రక్షణ కలుగుతుంది. బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటంవల్ల రక్తపోటును నియంత్రిస్తుంది. అందుకే బీపీ రోగులకు ఇది మంచి ఔషధమని చెప్పవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిది. ఈ బోడకాకరను ప్రతిరోజూ తినడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో దీన్ని తరచూ తీసుకోవడంవల్ల త్వరగా కడుపునిండిన భావన కలిగి ఆకలిని నియంత్రిస్తుంది. ఫలితంగా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

# రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు మినరల్స్ ఫైబర్ లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది. సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. డయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు. అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు. అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.

# షుగర్ పేషెంట్స్.. రోజు చపాతీలు తినడం మంచిదేనా..?

ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ ( బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చేసుకుంటున్నారు. అన్నంను పూర్తిగా పక్కనబెట్టి.. రొట్టెల వైపు మొగ్గు చూపుతున్నారు. అది జొన్న రొట్టె కావొచ్చు.. గోధుమ పిండితో తయారు చేసిన చపాతీ లు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం. అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు. ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను



నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచిదే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.

**మలబద్ధకం నివారణకు..**


రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్ధకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**బరువు నియంత్రణకు..**

బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

అవని

# గొంతులో గరగర సమస్యలకు.. సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**తేనె..**

గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

**హెర్బల్ టీలు..**


గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగా పనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడా గొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**పుదీనా ఆకులు..**

పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

# తుంటి ఎముకల భద్రం..

## ముందుజాగ్రత్తలే రక్ష



చాలామంది పెద్దవారిలో తుంటి ఎముకలు విరగడం తరచుగా చూస్తుంటాం. వయసులో ఉన్నవారికంటే వార్ధక్యంలో ఉన్నవారిలోనే ఎక్కువగా తుంటి ఎముక విరగడం జరుగుతుంటుంది. ప్రమాదవశాత్తు వారు కింద పడిపోవడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుంటుంది. వృద్ధుల్లో ఎముకలు బలహీనంగా ఉంటాయి. చిన్నపాటి దెబ్బ తగిలినా అవి విరిగే ప్రమాదం ఎక్కువ. అయితే, వయసులో ఉన్నవారిలో కంటే వృద్ధుల్లో ఎముకలు అతకడం చాలా కష్టం. అంతేకాదు, ఎముకలు విరిగినప్పుడు సమస్య అంతటితో ఆగకుండా ఇతర రుగ్మతలకు దారితీసి ప్రాణాపాయంగా మారే ప్రమాదమూ లేకపోలేదు. అందుకే, వయసు పైబడిన వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం చాలా అవసరం అంటున్నారు వైద్యులు. అయితే అన్ని సమయాలు మనవి కావు, కనుక అనుకోకుండా పెద్దవారిలో తుంటి ఎముకలు ఫ్రాక్చర్ అయినప్పుడు ఎలాంటి చికిత్స తీసుకోవాలి, హిప్ ఫ్రాక్చర్ వల్ల కలిగే ఇతర అనర్థాలేంటి, చికిత్స కోసం అందుబాటులో ఉన్న వైద్య పద్ధతులేంటి తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. సాధారణంగా వయస్సు పైబడిన వారు కింద పడటం వల్ల హిప్ ఫ్రాక్చర్స్ జరుగుతుంటాయి. వయసు రీత్య పెద్దవారిలో కంటి చూపు మందగిస్తుంది. దీంతో నేల ఉపరితలంపై ఉన్న ఎత్తు పల్లాలను వారు సరిగ్గా అంచనా వేయలేకపోతారు. మెట్లు ఎక్కడం లేదా దిగే సమయంలో చూపు ఆనక కింద పడటం, కండరాల బలహీనత వల్ల నడిచేటప్పుడు, కూర్చున్న చోటి నుంచి పైకి లేచేటప్పుడు, కూర్చునేటప్పుడు పట్టు తప్పి కింద పడిపోయే అవకాశాలూ ఉంటాయి. అంతేకాకుండా, డయాబెటిస్, న్యూరోపతి, బీపీ మందులు వాడుతుండటం వల్ల కొన్నిసార్లు కళ్లు తిరిగి కింద పడే అవకాశాలు ఉంటాయి. అంతేకాకుండా చాలామంది వృద్ధులు రాత్రి సమయాల్లో బాత్‌రూమ్‌కు వెళ్లినప్పుడు జారి పడుతుంటారు. వీళ్లు బాత్‌రూమ్‌కు వెళ్తే కాళ్లు కడుక్కోకుండా ఉండలేరు. తడికాళ్లతో ఫ్లోర్‌పై నడిచినప్పుడు అది నునుపుగా ఉండటం వల్ల జారిపడే అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా కిందపడిన సమయంలో చెయ్యి కింద పెడితే మణికట్టు (రిస్ట్ జాయింట్), పిరుదు మీద పడినప్పుడు తుంటి ఎముక ఫ్రాక్చర్ అవుతుంది. వయసు పెరిగే కొద్ది శరీరంలో క్యాల్షియం స్థాయులు తగ్గుతూ ఎముకలు బలహీనపడతాయి. అంటే ఎముకలు పటుత్వాన్ని కోల్పోయి చిన్నపాటి గాయమైనా విరిగిపోతాయి. అంతే కాకుండా విరిగిన ఎముకలు తిరిగి అతుక్కోవడం కూడా చాలా కష్టం.

# ఇక ఈ పొరపాట్లు చేస్తే ఫాస్టాగ్‌లు బ్లాక్‌లిస్ట్‌లోకి..

వాహన యజమానులు తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను విండ్‌స్క్రీన్‌పై సరిగ్గా అతికించకపోవడం వల్ల టోల్ బూత్‌ల వద్ద రద్దీ, తప్పు ఛార్జ్‌బ్యాక్‌లు, టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేయడం మొదలైన వాటి ద్వారా ఇది మొత్తం టోలింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో.. చాలా మంది వాహనాలు టోల్‌గేట్ వద్దకు రాగానే ఫాస్టాగ్ పని చేయవు. ఫాస్ట్ ట్యాగ్ మీ కారు విండ్ స్క్రీన్ కు అతికించారా.. లేదా అనేది నిర్ధారించుకోవాలి.




మీరు హైవే టోల్ బూత్ లకు వెళ్ళినప్పుడు స్కానింగ్ చేస్తున్నప్పుడు ఫాస్టాగ్ సరిగ్గా పని చేయకుంటే ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటి ఫాస్ట్‌ట్యాగ్‌లను బ్లాక్ లిస్ట్‌లో చేర్చనున్నారు అధికారులు. ప్రభుత్వం అలాంటి నియమాన్ని రూపొందించింది. ఇటీవల విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వదులుగా ఉన్న ఫాస్ట్ ట్యాగ్ లను బ్లాక్ లిస్ట్ చేయాలని నిర్ణయించింది. సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్‌లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాల్సి ఉంటుంది. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదని గుర్తించారు అధికారులు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే 'లూజ్ ఫాస్టాగ్'గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్ఏఐ తెలిపింది. అంతేగాక, కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది. మీ ఫాస్ట్‌ట్యాగ్ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోతే, అది బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్ళవచ్చు. మీరు మీ ఫాస్ట్‌ట్యాగ్‌ని మీ వాహనానికి సరిగ్గా అంటించకపోతే లేదా టోల్ గేట్ల వద్ద దానిని సరిగ్గా ఉపయోగించకపోతే అది బ్లాక్‌లిస్ట్ చేయవచ్చు. అంతేకాదు.. ఫాస్ట్‌ట్యాగ్ ఖాతాను ప్రారంభించిన తర్వాత మీరు ప్రక్రియను పూర్తి చేయకపోతే అది బ్లాక్‌లిస్ట్ చేయవచ్చు. ఎప్పుడు కూడా మీ ఫాస్టాగ్‌లో తగినంత బ్యాలెన్స్ ఉందని నిర్ధారించుకోండి. దానిని మీ వాహనానికి సరిగ్గా అతికించి టోల్ గేటు వద్ద సరిగ్గా ఉపయోగించండి. వాహన యజమానులు తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను విండ్‌స్క్రీన్‌పై సరిగ్గా అతికించకపోవడం వల్ల టోల్ బూత్‌ల వద్ద రద్దీ, తప్పు ఛార్జ్‌బ్యాక్‌లు, టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేయడం మొదలైన వాటి ద్వారా ఇది మొత్తం టోలింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో టోల్ బూత్‌ల వద్ద వాహనాలు ఆలస్యం అవుతున్నాయని, దీనివల్ల ఇతర హైవే వినియోగదారులకు అసౌకర్యం కలుగుతుందని గమనించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

ఎలా బ్లాక్ లిస్ట్ చేయబడతాయి?

లూజ్ అయిన గురించి నివేదించడానికి హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక ప్రత్యేక ఇమెయిల్ సృష్టించింది. టోల్ బూత్‌లలో లూజ్ అయిన కనిపించినప్పుడు కలెక్షన్ ఏజెన్సీలు, కన్సెషనరీలు వెంటనే ఆ ఇమెయిల్‌కు సమాచారం పంపాలని కోరారు. దీని ఆధారంగా అటువంటి బ్లాక్‌లిస్ట్ అవుతాయి.

# ఇక సైబర్ మోసాలకు చెక్

## డిజిటల్ చెల్లింపుల సేఫ్టీకి ఎన్‌పీసీఐ సూచనలు!

డిజిటల్ చెల్లింపులు మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారాయి. కోట్లాది మంది తమ రోజువారీ లావాదేవీలను వేగంగా, సులభంగా పూర్తి చేయడానికి వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే, డిజిటల్ చెల్లింపుల వాడకం పెరుగుతున్న కొద్దీ, వాటి భద్రత పట్ల అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. సురక్షితమైన చెల్లింపు పద్ధతులను పాటించడం ద్వారా మీ డిజిటల్ అనుభవం సురక్షితంగా ఉంటుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సూచిస్తోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా చేయడానికి అందించిన 5 ముఖ్యమైన చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం డిజిటల్ చెల్లింపులు దేశ వ్యాప్తంగా కోట్లాది మందికి రోజువారీ లావాదేవీలను వేగవంతం, సులభతరం చేశాయి. వాడకం పెరిగే కొద్దీ, డిజిటల్ చెల్లింపుల భద్రత పట్ల వినియోగదారులలో అవగాహన పెరగాలి. సురక్షితమైన చెల్లింపు విధానాలను పాటించడం సులభమే, ఇవి దీర్ఘకాలంలో మీకు డిజిటల్ అనుభూతిని భద్రంగా ఉంచుతాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా జరపడానికి 5 చిట్కాలను సూచిస్తోంది.


ఏదైనా పేమెంట్ చేసేటప్పుడు స్క్రీన్‌పైన కనిపించే పేరును తప్పకుండా తనిఖీ చేయండి. మీరు ఎవరికి డబ్బు పంపిస్తున్నారో, ఆ పేరే స్క్రీన్ మీద ఉందో లేదో నిర్ధారించుకోండి. చెల్లింపును నిర్ధారించడానికి కొన్ని సెకన్ల సమయం తీసుకోండి. తొందరపడి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడండి. ఎప్పుడూ అధికారికమైన, పేరున్న యాప్‌లు లేదా వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే చెల్లింపులు జరపండి. మీకు తెలియని వారు, నమ్మకం లేని వారు పంపే లింకుల ద్వారా యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. అటువంటి లింకులను క్లిక్ చేయకండి. మీ యూపీఐ పిన్, ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్), లేదా బ్యాంక్ వివరాలు అత్యంత వ్యక్తిగతమైనవి, గోప్యమైనవి. మేము బ్యాంక్ నుండి కాల్ చేస్తున్నాం, లేదా పోలీసులం, లేదంటే ప్రభుత్వ కార్యాలయానికి చెందినవారం అని ఎవరైనా చెప్పినా సరే, ఈ వివరాలను ఎవరితోనూ పంచుకోకండి. వెంటనే పేమెంట్




చేయాలని లేదా మీ వివరాలను అత్యవసరంగా ఇవ్వాలని ఎవరైనా మిమ్మల్ని తొందరపెడితే, కంగారుపడకండి. కాస్త సమయం తీసుకోండి. ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. అవసరమైతే, వారికి తిరిగి కాల్ చేస్తానని చెప్పండి. మీకు కావాల్సినంత సమయం తీసుకోవడంలో ఎటువంటి తప్పు లేదు. మీరు చేసే చెల్లింపులకు సంబంధించిన ఎస్ఎంఎస్, యాప్ నోటిఫికేషన్‌లను ఎప్పుడూ ఆన్ చేసి ఉంచండి. ప్రతి అలర్ట్‌ను జాగ్రత్తగా చదవండి. ఏదైనా తేడాగా అనిపిస్తే, వెంటనే మీ బ్యాంక్ లేదా పేమెంట్ యాప్‌ను సంప్రదించండి. ఈ అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా మీరు మీ డిజిటల్ భద్రతను సొంతంగా చూసుకోగలరు. అవగాహన, బాధ్యతాయుతమైన వినియోగం పెరిగే కొద్దీ రోజువారీ డిజిటల్ చెల్లింపులు సురక్షితంగా మారుతాయి. అనుమానాస్పద నంబర్లు కనిపించినప్పుడు వెంటనే నేషనల్ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి డయల్ చేయండి లేదా టెలికమ్యూనికేషన్స్ విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేయాల్సి వస్తే, దర్యాప్తుకు సహాయపడటానికి మెసేజ్‌లను సేవ్ చేసుకోండి, స్క్రీన్‌షాట్‌లు తీసుకోండి, సంభాషణలను నమోదు చేయండి. ఎన్ఎస్ఈలో విద్యుత్ ఫ్యూచర్స్ ప్రారంభం.. ఇండియా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) భారత విద్యుత్ డెరివేటివ్స్ మార్కెట్ అభివృద్ధిలో కీలక ముందడుగు వేసింది. విజయవంతంగా నెలవారీ విద్యుత్ ఫ్యూచర్స్ కాంట్రాక్టులను ప్రారంభించినట్లు ఎన్ఎస్ఈ సోమవారం ప్రకటించింది.

# తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు.. ఎక్కడెక్కడ అంటే..

కొన్ని నగరాల్లో ధరలు చౌకగా మారగా, మరికొన్ని నగరాల్లో ధరలు ఖరీదైనవిగా మారాయి. ఇంటి నుండి బయలుదేరే ముందు ఖచ్చితంగా ఒకసారి పెట్రోల్, డీజిల్ ధరలను తనిఖీ చేయండి. అయితే ధరలు అన్ని ప్రాంతాల్లో తగ్గాయనుకుంటే పొరపాటు. తెలుగు రాష్ట్రాల్లో.. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గడం భారతదేశ రిటైల్ మార్కెట్‌ను కూడా ప్రభావితం చేసింది. అయితే ధరలు అన్ని ప్రాంతాల్లో తగ్గాయనుకుంటే పొరపాటు. తెలుగు రాష్ట్రాల్లో ధరలు యధివిధాగా కొనసాగుతున్నాయి. తగ్గిన ధరలు నోయిడాలో మాత్రమే. మరికొన్ని ప్రాంతాలలో స్వల్పంగా పెరిగాయి. చమురు కంపెనీల డేటా ప్రకారం.. నోయిడాలో పెట్రోల్ ధర లీటరుకు 18 పైసలు తగ్గి రూ.94.75కి, డీజిల్ ధర 19 పైసలు తగ్గి రూ.87.78కి చేరుకుంది. అయితే, ఘజియాబాద్‌లో పెట్రోల్ ధర 19 పైసలు పెరిగి రూ.94.64కి, డీజిల్ ధర 21 పైసలు పెరిగి రూ.87.41కి చేరుకుంది. బీహార్ రాజధాని పాట్నాలో పెట్రోల్ ధర 28 పైసలు పెరిగి రూ.105.43కి, డీజిల్



ధర 27 పైసలు పెరిగి రూ.91.69కి చేరుకుంది. అదే సమయంలో ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి పెద్ద నగరాల్లో ఈరోజు పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు.

ఢిల్లీ- పెట్రోల్ రూ. 94.72, డీజిల్ లీటరుకు రూ. 87.62

ముంబై- లీటర్ పెట్రోల్ ధర రూ. 103.44 ఉండగా, డీజిల్ లీటరు ధర రూ. 89.97.

చెన్నై- పెట్రోల్ లీటర్‌కు రూ. 100.76, డీజిల్ లీటరుకు రూ. 92.35.

కోల్‌కతా- లీటర్ పెట్రోల్ రూ. 104.95, డీజిల్ లీటరుకు రూ. 91.76.

హైదరాబాద్- లీటర్ పెట్రోల్ ధర రూ.107.46 ఉండగా, రూ.96.70 ఉంది.

గత 24 గంటల్లో ముడి చమురు ధర స్వల్పంగా తగ్గింది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు %వి69.01, ఔ×% బ్యారెల్‌కు వద్ద ట్రేడవుతోంది. ప్రపంచ మార్కెట్లో డిమాండ్, సరఫరా కారణంగా ఈ పతనం జరిగింది.

**ధరల్లో తేడా ఎందుకు ఉంటుంది?**

ప్రతి ఉదయం 6 గంటలకు కొత్త పెట్రోల్, డీజిల్ ధరలు అప్‌డేట్ చేస్తారు. ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్, వ్యాట్, ఇతర ఛార్జీలు జోడించడం వలన, ధరలు అసలు ధర కంటే దాదాపు రెట్టింపు అవుతాయి. పెట్రోల్, డీజిల్ చాలా ఖరీదైనవిగా కనిపించడానికి ఇదే కారణం. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు, రూపాయి విలువ కూడా ఈ రేట్లను ప్రభావితం చేస్తాయి. ముడి చమురు చౌకగా ఉంటే, కొన్ని నగరాల్లో ఉపశమనం ఉండవచ్చు. కానీ పన్నుల కారణంగా పూర్తి ప్రయోజనం అందుబాటులో లేదు.

నినాదం మార్కెట్

# రైలు ప్రయాణికులకు శుభవార్త..

## జనరల్ బోగీలపై రైల్వే సంచలన నిర్ణయం..



ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా.. రైలు ప్రయాణికులకు శుభవార్త.. జనరల్ బోగీలపై రైల్వే సంచలన నిర్ణయం.. నివేదిక ప్రకారం.. ప్రతి కోచ్‌లో టిక్కెట్ల సంఖ్య పరిమితం చేయనుంది రైల్వే. అంటే 150 టిక్కెట్ల తర్వాత అదనపు టిక్కెట్లు అందుబాటులో ఉండవు. ఇది కాకుండా రైలులో రద్దీని తగ్గించడానికి వేచి ఉండటానికి కోచ్‌లలో మొత్తం సీట్లలో 60 శాతం, స్లీపర్ కోచ్‌లలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్లలో 30 శాతం ఉంచాలని రైల్వేలు గతంలో నిర్ణయించాయి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, స్టేషన్‌లో రద్దీని తగ్గించడానికి కూడా ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం ఇది పరీక్ష దశలోనే ఉంది. ఈ నిర్ణయం వెనుక ఫిబ్రవరి 2025లో నిర్వహించిన ఒక సర్వే కూడా ఉంది. దీనిలో ప్రయాణికులు స్టేషన్‌లో రద్, అసౌకర్యం గురించి ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, రైల్వేలు ఈ కొత్త నియమాన్ని రూపొందించాయి. స్టేషన్‌లో ఈ వ్యవస్థను అమలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. టికెట్ కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించడానికి అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుంది. అలాగే నోటీసు బోర్డులు, ప్రయాణికులకు అవగాహన కల్పించడానికి ప్రకటనలు ఉపయోగించబడతాయి. తద్వారా ఈ నియమాన్ని సరిగ్గా అమలు చేయవచ్చు.

**ప్రయాణికులకు సౌకర్యాలు:**

ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా స్టేషన్‌లో గందరగోళాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుస్తుందని రైల్వేలు విశ్వసిస్తున్నాయి.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
16 జులై 2025
www.ninadam.co.in

# కష్టాలు ఎదురైనా చదువు ఆపొద్దు

## చర్లపల్లి అభివృద్ధికి నిధుల కేటాయింపు



**నాచారం, జులై 15 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ అభివృద్ధి పనులకు 4.21 కోట్ల నిధులు మంజూరు. ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి. చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు. చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు. మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51కోట్లు ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు. సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనే నిధుల విడుదల అయ్యాయని పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్ లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని, దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి కాలనీ వాసులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ వేలం నిలిపివేయాలని వినతి



**నాచారం, జులై 15 (నినాదం) :** మీర్పేట్ - హెచ్‌బి కాలనీ డివిజన్ హెచ్‌బీ కాలనీ మెయిన్ రోడ్‌పై ఉన్న కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్‌ని కాపాడవలసిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డితో కలవగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులతో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి సమస్యను వివరించడం జరిగింది. ఈ సమస్యపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో అధికారులను, మంత్రులను కలిసి సమస్య పరిష్కరించే విధంగా సహకారం అందిస్తానని, ఈ వేలం ప్రక్రియను నిలుపుదలకు కృషి చేస్తానని తెలిపారు.

## శిక్షణా తరగతుల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**నాచారం, జులై 15 (నినాదం) :** ఈ నెల 19వ తేదీన బీఆర్‌ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి తెలియజేయనున్న కేటీఆర్, హరీష్ రావు. ఈ నెల 19వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ వీఎన్‌ఆర్ గార్డెన్ లో కేటీఆర్, హరీష్ రావు అధ్యక్షతన జరగనున్న శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రాకేష్, బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన

### విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ మనుచౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి,జులై15,(నినాదం):** విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి లోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ బాలుర స్కూల్, జూనియర్ కాలేజీలని సందర్శించి నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలా ఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు, సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టు లు కష్టంగా ఉన్నాయా అలాగే ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వాటర్ ట్యాంక్ మరమ్మతుల వలన నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని, డోర్స్, ఫ్యాన్స్, భోజనం వంటి సమస్యలతో ఇబ్బందులు వస్తున్నాయని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి ట్యాంకును వెంటనే మరమ్మతులు చేపట్టాలని, భోజనం, టిఫిన్స్, తయారుచేసే సామాగ్రిని కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, డోర్లు, ఫ్యాన్లు తక్షణమే రిపేర్లు చేయించి వాడకంలో తీసుకోవాలని ఆదేశించారు. అలానే ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులను భోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు, అలాగే క్రీడలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు. వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని. బియ్యం, కూరగాయలను బాగా కడగాలని..వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, హెడ్ మాస్టర్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే గుర్తింపు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జులై 15 ( నినాదం):** క్రీడాకారులకు కావలసిన మద్దతు, మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే వారు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే అవకాశముందని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.విక్టరీ బ్యాట్మెంటన్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, "ప్రతిభకు మార్గదర్శకత్వం, సదుపాయాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలంటే ఇటువంటి అకాడమీల ప్రాధాన్యత మరింత పెరుగుతుంది" అని అన్నారు. ప్రాంతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం ఇవ్వాలని, ప్రభుత్వం దిశగా ముందడుగు వేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు వెంకట రమణా రెడ్డి, ప్రసాద్, కోనేరు భాస్కర్, తదితరులను అభినందించిన ఎమ్మెల్యే, యువతకు ఇది ఒక మంచి వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, బాల్కా సుమన్, గెల్లు శ్రీనివాస్, కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ రోజారాణి



**కొడంగల్, జులై 15(నినాదం):** బొంరాస్ పేట్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా రోజారాణి మంగళవారం భాధ్యతలు చేపట్టారు. పరిగి జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ గతంలో ఇక్కడ ఇంచార్జీ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ నూతన ప్రిన్సిపాల్ కు భాధ్యతలు అప్పగించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కై వారికి నాణ్యమైన విద్య నందించడం తో పాటు కళాశాల సమగ్రాభివృద్ధి కై సహచర అధ్యాపక బృందం తో కలిసి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గతంలో సికింద్రబాద్ లోని వైఎంసిఏ కళాశాల లో గణిత అధ్యాపకురాలిగా విధులు నిర్వహించగా ప్రమోషన్ పై ప్రిన్సిపాల్ ఇక్కడకు వచ్చారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో విశ్వనగరంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై అలాగే చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పర్యటిస్తానని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రటరీ చంద్రయ్య, జాయింట్ సెక్రటరీ సక్రూ, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, అడ్వైజర్లు శ్యామ్, నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య, మహేందర్, సాయిరాం, సూర్య, మెంబర్స్ , శ్రీను, అర్జున్, దుర్గయ్యా, నికరణ, శంకర్, సాయి కుమార్, నవీన్, రాజు, యేసు, మోజేశ్, జైపాల్, సునీల్, రాములు, క్రాంతి, అభిలాష్, ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగింటి ఆడపడుచులు జరుపుకునే ఘనమైన పండగ బోనాలు పండగ


### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఆషాడం మాసం వస్తుందంటే చాలు తెలంగాణ రాష్ట్రంలో బోనాల సందడి మొదలవుతుందని, వర్షాకాలం ప్రారంభంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా, ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటూ అమ్మవారిని వేడుకుంటూ తెలుగింటి ఆడబడుచులు జరుపుకునే ఘనమైన పండగ బోనాలు పండగ అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు గాను మంజూరైన రూ. 30,61,000 నిధులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈఓ సత్యనారాయణ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలను శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల జాతరకు నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రావుల రాఘవయ్య వర్ధంతి

### రాఘవయ్య స్మృతిస్తూపం వద్ద నివాళులు



**కుత్బుల్లాపూర్, జులై 15 (నినాదం) :** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం పెద్దదేవలపల్లి గ్రామంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తండ్రి రావుల రాఘవయ్య 8వ వర్ధంతి . ఈ రాఘవయ్య స్మృతి స్తూపం వద్ద రావుల శేషగిరి తో పాటు ఆయన సోదరులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రావుల రమణ, రావుల వరప్రసాద్, రావుల రాజు, రావుల సత్యనారాయణ, రావుల వెంగళరావు, ఎన్.వెంకన్న, సిపిఎం నాయకులు ఎక్స్ ఎంపీటీసీ లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాము, వెంకన్న, సోమయ్య, బిస్మిల్లా, మల్లయ్య, రామచంద్రయ్య, జగదీష్ గుప్తా, అంజయ్య, రామచంద్రుడు మోహన్ పెద్దదేవులపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెవిఆర్ వ్యాలీలో పాలెం పోచమ్మతల్లి ఆలయ పునరుద్ధరణ పనులు

### హాజరైన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కెవిఆర్ వ్యాలీలో శ్రీ పాలెం పోచమ్మ తల్లి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు కులం హనుమంత రెడ్డి కార్యాలయ వర్గాలు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ లక్ష్మా రెడ్డి, గోపాల్ పద్మ రావు, కెవిఆర్ వ్యాలీ అధ్యక్షులు మనోజ్‌రెడ్డి, రాజేష్, కిరణ్ రెడ్డి, శివరామ కృష్ణ రెడ్డి, సుజిత్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, హరి వర్ధన్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి



**కుత్బుల్లాపూర్, జులై 15 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఎంఎ & యుడి డిపార్ట్మెంట్ ) డా.టి.కె. శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడి ఉన్న దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు నాగులూరు, డి.పోచంపల్లి, దుండిగల్,, అలాగే లంబాడి తాండల అభివృద్ధి కోసం కావలసిన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీ,మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలని వినతిపత్రంలో కూన శ్రీశైలం గౌడ్ వినతి పత్రంలో వివరించారు.అనంతరం డా.టి.కె. శ్రీ దేవి సానుకూలంగా స్పందించి దుండిగల్ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

### లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 15 (నినాదం):** నిరుపేదల పాలిట ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఒక వరము లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు కావలసిన ఆర్థిక స్థోమత లేక అనేక ఇబ్బంది పడుతున్నారు. పలువురు నిరుపేదలు కొలను హనుమంత రెడ్డిని కలిసి తమ ఆరోగ్య పరిస్థితులను ఆర్థిక స్థితిగతులను సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో కావలసిన ఆర్థిక సహాయంను మంజూరు చేయించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు ఉంగరాల వెంకటేశ్వర్ రావు కు - రూ 42,500/-, సిరా కేదార్నాథ్ కు రూ 60,000/-, గోమారం జయ లక్ష్మి కి రూ. 47,500/- , 127 డివిజన్ గిరి నగర్ వాసులు తసీన్ బేగమ్ కు రూ. 33,500/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ వాసులు నల్ల అరుణ్ కుమార్ గౌడ్ కు రూ. 42,500/-, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు పున్న రఘునాథ్ కు రూ. 60,000/- , పరిపటి అజిత కు రూ . 35,000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు నారెడ్ల కార్తీక్ రెడ్డికి రూ. 40,000/-, ఖతీజ బీ కు రూ. 30,000/-, ధమ్మని సత్యనారాయణ కు రూ. 60,000/-, ప్రగతి నగర్ వాసులు కె. శ్రీదేవి కి రూ. 60,000/-, బౌరంపేట్ మొహమ్మెద్ బిబి కి రూ. 50,000/-, అఖీనబోయిన మణెమ్మ కు రూ. 60,000/-, మడి ప్రేమలత కు రూ. 60,000/-, దూలపల్లి వాసులు సురుకొంటి శివ రాణి కి రూ. 49,000/-, అడల ప్రకాష్ కు రూ. 60,000/-, బాచుపల్లి వాసులు జెర్మయ్య రామనాథుల కు రూ. 60,000/-, సయ్యద్ అహ్మద్ అలీ కి రూ. 60,000/-, కర్రీ ప్రసన్న కుమార్ కు రూ. 30,000/- ల చెప్పున సి ఎం ఆర్ ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్‌కు నిధుల వరద..!

### పలు అభివృద్ధి పనులకు రూ.4.21 కోట్ల నిధులు మంజూరు

### ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి



**కాప్రా, జులై 15 (నినాదం):** కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ పరిధిలోని ప్రాంతాలకు చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు. చర్లపల్లి డివిజన్‌లోని మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51కోట్లు చర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు. సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనే నిధుల విడుదల అయ్యాయని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని, దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు. చర్లపల్లి డివిజన్ కు అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి కాలనీ వాసులకు అంద చేశారు. కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నగర్ కాలనీ, నాగార్జున నగర్, చిన్న చెర్లపల్లి, పెద్ద చెర్లపల్లి, ఆఫీసర్స్ కాలనీ, బిన్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి సర్కిల్ ఉప కమిషనర్‌గా జకియా సుల్తానా

**అల్వాల్, జులై 15 (నినాదం):** మల్కాజిగిరి సర్కిల్ ఉప కమీషనర్‌గా జకీయా సుల్తానా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఉప కమీషనర్‌గా ఉన్న జి.రాజు ఉప్పల్ సర్కిల్‌కి బదిలీ అయ్యారు.



నినాదం



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్**



**జమ్మికుంట, జులై 16 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న సేవల గురించి వసతుల గురించి ఆరా తీయడంతో పాటు డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసు కున్నారు. అనంతరం డాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ వర్షాకాల సీజన్లో వైద్యులందరూ అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరూ వైద్యానికి వచ్చిన వారితో సఖ్యతతో మెలిగి అవసరమైన సేవలను అందించాలని పేర్కొన్నారు. ప్రజలందరూ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దానివల్ల దోమలు ఈగలు తయారై ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలలో సిసి కెమెరాలు చోరీ



**జమ్మికుంట,జూలై 14 (నినాదం):** ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 సిసి కెమెరాలు దొంగ లించినారని ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు చిటికెన వేణు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలి పారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ... మూడు సీసీ కెమెరాలు కరెంటు పరికరాలు దొంగ లించారని వాటి విలువ సుమారు 40వేలు ఉంటుందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్మార్ట్ సిటీ పనుల పేరుతో సంచులు నింపుకుంటున్న అధికారులు

**కాపువాడ జెన్షన్ ఫౌంటెన్ వైరింగ్ కు 17 లక్షల 50వేలు ఖర్చు చేశామని చెప్పడం విడ్డూరం**

**మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్, జులై 15 (నినాదం):** స్మార్ట్ సిటీ పేరుతో ప్రజలను దోచుకోటున్న అధికారులు అన్నా సర్దార్ రవీందర్ సింగ్ హోటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కరీంనగర్ నగర పాలక సంస్థలో పలు అంశాలపై అధికారులను వ్యవహరణ తీరును నగర ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో మాట్లాడారు. కరీంనగర్ లో నగర ముఖ్యంగా మూడు జెన్షన్ ల నిర్మాణాన్ని స్టాండర్డ్ షెడ్యూల్ రేట్ల ప్రకారం చేయలేదని , కొటేషన్ ఆధారంగా టెండర్లు నిర్వహించి అప్పగించారని సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలోని ఒక్క కాపువాడ జెన్షన్ ఫౌంటెన్ వైరింగ్ కు 17 లక్షల 50వేలు ఖర్చు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.జిల్లాలోని ఒక్క జన్షన్ కు 17లక్షల వైరింగ్ ఏంటని బంగారి తీగలతో అట్టహాసంగా పూర్తి చేసిన 10 లక్షలు కూడా అవ్వదని సర్దార్ రవీందర్ సింగ్ ఎద్దేవ చేశారు.స్మార్ట్ సిటీ పనుల పేరుతో కరీంనగర్ నగర పాలక సంస్థలో పనిచేసిన అధికారులు ప్రజల రక్తాన్ని పీల్చి రాక్షసుల వలే ఎగబడి దోచుకొని సంచులు నింపుకున్నారని మండిపడ్డారు.ఇలాంటి లంచగొండి అధికారులపై ఎన్ని కేసులు పెట్టిన పట్టించుకోవడం లేదని వీళ్ళని ప్రజలే ఊరికిచ్చి తరిమికొట్టాలని మాజీ మేయర్ , పిలుపునిచ్చారు.జిల్లా నగర పాలక సంస్థలో అన్ని సమస్యలే ఉన్నాయని కూపీ లాగితే డొంక కదులుతుందని జిల్లాలో పెద్ద కుంభకోణం జరుగుతుందని సర్దార్ రవీందర్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ ప్రజలు ఓపికవంతులని , మా ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారే తప్ప అవినీతితో కాదని సర్దార్ రవీందర్ సింగ్ గుర్తు చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పేరిట వందల కోట్ల కుంభకోణం జరుగుతున్న , ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన కేసులు పెట్టిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలపై చిన్న తప్పిదం చేస్తేనే కటకటాల పాలు చేసే మీరు , అధికారుల పై క్రిమినల్ కేసులు పెట్టాలని, అక్రమంగా దోచుకున్న వాటిని సాక్ష్యాలతో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా , కేసులు పెట్టిన కూడా కనీసం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ ను రవీందర్ సింగ్ ప్రశ్నించారు. -జిల్లాలోని ప్రజలు ఎల్ ఆర్ ఎస్ కోసం పైసా పైసా జమ చేసుకొని మున్సిపల్ లో అనుమతి కోసం 2 గుంటలకు దాదాపు 2 లక్షల పైగా ప్రభుత్వానికి చెల్లిస్తారని పేర్కొన్నారు.మున్సిపల్ లో ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని జిఓ 190 ప్రకారంగా కేవలం 30% శాతం ఆదాయాన్ని వారి సొంత డివిజన్ అభివృద్ధికి , మిగతా 70% శాతం జంట డివిజన్లకు కేటాయించాలని స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం అడిగితే లేదని చెప్తున్నారని టెండర్లు ఎలా నిర్వహించారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల ఎల్ఆర్ఎస్ సొమ్మును వేరే పనులకు కేటాయించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని మండిపడ్డారు.ఇప్పుడున్న ఎల్ఆర్ఎస్ అకౌంట్ లో డబ్బుల వివరణ అడిగితే లెక్కలు చెప్పట్లేదని ఇష్టానుసారంగా అధికారులు మాట్లాడుతున్నారని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థకు వినియోగించని ఎల్ఆర్ఎస్ నిధులు , ప్రజల వద్ద నుండి ఎందుకు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల నుంచి ఎల్ఆర్ఎస్ డబ్బులు వసూలు చేసుకుని నగరపాలక సంస్థ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయట్లేదని రవీందర్ సింగ్ స్పష్టం చేశారు. కరీంనగర్ ప్రజలు రాత్రి పగలు కష్టపడి శ్రమించి రూపాయి రూపాయి జమ చేసుకొని మున్సిపల్ అనుమతి కోసం ఎల్ఆర్ఎస్ కడితే అన్యాయంగా వారి సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి ఏటా వర్షాకాలంలో మొక్కలు నాటడం , నీటి ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని చేపట్టేవాళ్లం కానీ నేటి వరకు ఒక్క ఇంకుడు గుంతలు కూడా కట్టలేదని మొక్కలు నాటడం కోసం నర్సరీ ఏర్పాటు చేశారని కానీ ఇప్పటికీ వరకు ఒక్క మొక్క నటలేదని , నగర ప్రజల అభివృద్ధి కార్యక్రమాలు గాలికి వదిలేసారని వాపోయారు.ఇప్పటికైనా కరీంనగర్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ జిల్లాలోని అవినీతి అక్రమాలు దోపిడీ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కోరారు.ఈ విలేకరుల సమావేశం లో కేంసారపు తిరుపతి, గుంజపడుగు హరిప్రసాద్ పాల్గొన్నారు.

## 20వ తేదీన రామప్పకు ఆర్టీసీ స్పెషల్ బస్ సౌకర్యం

**హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్**



**జమ్మికుంట: జులై 16 ( నినాదం):** ఈనెల 20వ తేదీన హుజురాబాద్ నుండి రామప్పకు స్పెషల్ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.హుజురాబాద్ పట్టణం, జమ్మికుంట మండలం లోని ప్రయాణికులకు మల్లూరు , మేడారం,రామప్ప , లక్నవరం వెళ్ళే వారికి అవకాశం కల్పిస్తున్నాం అని బియ్యం తెలిపారు.జూలై 20 తేదీన ఉదయం 06:00 కి హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్ ఏర్పాటు చేశాం అని ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని తెలిపారు. బస్ టికెట్ ధర పెద్దలకు 800 /- పిల్లలకు 430 /- అడ్వాన్స్ బుకింగ్ కొరకు డి ఎం:9959225924 ఎస్ టి ఐ:9704833971 9866117385, 924715 9535, 9177324963 సంప్రదించండి. అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు. అలాగే ప్రయాణికులతో పాటు, విహార యాత్ర కోసం వెళ్ళే వారికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు అతి తక్కువ ధరకు స్పెషల్ బస్ ఇస్తాము అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించు కోవాలి అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు.

## రేషన్ కార్డులు పేదలకు వరం

**యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**



జమ్మికుంట, జూలై 16 (నినాదం): రాష్ట్రంలో పది సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అందించడంతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం కనబడుతుందని ఇకపై మేము కూడా సన్న బియ్యంతో అన్నం తిందామని మా కడుపు నింపుతున్న దేవుడు సీఎం రేవంత్ రెడ్డి అని రేషన్ కార్డు పొందుతున్న అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులను అందించడం సంతోషంగా ఉందని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల చిత్రపటాలకు స్థానిక గాంధీ చౌరస్తాలో వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమనేని పరుశురాం, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలనే ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందనీ, రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవం అని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన మాత్రం చేయలేదనీ, ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం కోసం రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నరన్నారు అని పేర్కొన్నారు. కొత్తగా 5.6 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశారని 26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేసి, 3.10 కోట్లమందికి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందనీ తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషంగా ఉంటుందనీ, సోనియమ్మ కల నెరవేరుతుందనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజాధనాన్ని దోచుకుంది తప్ప, పేదవారికి పట్టెడం అన్నం పెట్టాలన్న ఆలోచన మాత్రం చేయలేదన్నారు. ప్రజలంతా ఆశీర్వాదాలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పాతకాల రమేష్, రేవంత్, మండల ఉపాధ్యక్షులు అరుణ్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబుషి అజయ్, యూత్ నాయకులు రాచపల్లి రాజు, ఏరెడ్డి సతీష్, జావిద్, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, బండి పవన్, దీపక్, వెంకటేష్, అష్రఫ్, జాన్సన్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

**కొత్త రేషన్ కార్డుల విడుదల తో పేదల కండ్లల్లో ఆనందం..**

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతాం**



**జమ్మికుంట, జూలై 16 (నినాదం) :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అన్వేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఈ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, పది సంవత్సరాల తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి విషయంలో మాటల్లో కాకుండా చేతల్లో చూపెడుతుందని ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజలు ఇచ్చే విధంగా ప్రజాపాలన కొనసాగిస్తుందని వారు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని అవి చూడలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో ఒక నిరుపేదలకు ఒక ఇల్లు ఇవ్వలేదని కనీసం రేషన్ కార్డు కూడా ఇచ్చిన సందర్భం లేదని వారు ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షల 61 వేల కొత్త రేషన్ కార్డు లు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఐదు లక్షల 61 వేల రేషన్ కార్డులో 17 లక్షల మంది వారి పేర్లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 26 లక్షల మందికి రేషన్ కార్డులలో పేరు మార్పిడి చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో కొత్తగా 40 లక్షల మందికి అర్హులుగా గుర్తించి వారికి కార్డులు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఇది ప్రభుత్వ విజయమని వారు కొనియాడారు. ఇన్ని రకాలుగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు పోతుంటే టిఆర్ఎస్ నేతలు మాత్రం ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ నియోజకవర్గం కార్యదర్శి ఉమ్మడి సందీప్ హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, కమలాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రశాంత్ వీణవంక మండల ఎన్ ఎస్ యు ఐ కాటిపల్లి అజయ్ హుజురాబాద్ అధ్యక్షులు మహేష్, మోరే అజయ్ పనికెల శ్రీకాంత్ మాట్ల రాజేష్ శనిగరపు దినేష్ సంపత్ బాబర్ అనిల్ బిక్షపతి సాయి నితిన్ రాజకుమార్ పాల్గొన్నారు.

## యువత నైపుణ్య విద్యతోనే దేశ భవిత

**కరీంనగర్, జులై 15 నినాదం న్యూస్:** యువభారతంలో నేడు పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీవిద్యార్థుల్లో విద్యతో పాటు నైపుణ్యాల పునాదులు వేయాలని, పాఠ్యాంశాలతో పాటు సమాంతరంగా వ్యక్తిత్వ వికాస అంశాలపై కూడా బోధనలు తప్పనిసరిగా కొనసాగాలని లయన్ రాజేంద్ర ప్రసాద్? అన్నారు. ఈ రోజు కరీంనగర్ భగత్నగర్ సిద్ధార్థ హైస్కూల్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ శాతవాహన ఏర్పాటు చేసిన రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ కౌమార యువత నైపుణ్యాల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ నేటి డిజిటల్ యువత జీవనశైలి విపరీత ధోరణులను చూస్తున్నామని, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన అగత్యం ఏర్పడుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా లయన్స్ క్వెస్ట్ మల్టిపుల్ కోఆర్డినేటర్ ముచ్చ రాజి రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ లయన్ ఏ. శివప్రసాద్?లు మాట్లాడుతూ నైతిక విలువలు, ఆశావహ దృక్పథం కలిగిన యువశక్తి మాత్రమే దేశ భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని అన్నారు. సిద్ధార్థ స్కూల్స్ అధిపతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్వెస్ట్ కౌమార యువత నైపుణ్య శిక్షణకు తమ పాఠశాలను ఎంపిక చేయడం సంతోషదాయకం అని, ఈ శిక్షణను అందరు విద్యార్థులకు విధిగా ఇస్తామని తెలిపారు. ఉపగవర్నర్ లయన్ ఎం భద్రేశం, లయన్ గాలిపల్లి వెంకట్, లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ వి జగదీశ్వరాచారి, లయన్ ఇవుగుర్తి రమేశ్, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవాభావం..అందరికీ కంటి వైద్య పరీక్షలు




**కోరుట్ల, జూలై 15:** అందరికీ కంటి వైద్య పరీక్షలు లయన్స్ క్లబ్ లక్ష్యంగా సేవాభావంతో పని చేయడం అభినందనీయం అని వక్తలు కొనియాడారు. మంగళవారం కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 224 మందికి కంటి పరీక్షలు చేసి ఇందులో 54 మందికి మోతె బిందు (%జుఘ్తీఖుష్%) సమస్యతో బాధపడుతిన్నట్లు గుర్తించి ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్ లో తరలించారు. ప్రతీ ఒక్కరికి రూ. 20,000 వేల విలువైన సర్జరీలు నిర్వహించేందుకు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అన్ని రకాల సౌకర్యాల ఏర్పాట్లు చేశారు. శస్త్ర చికిత్స అనంతరం ఈ నెల 17న తిరిగి కోరుట్లకు భద్రతగా చేర్చనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్ , లయన్ గుంటుక చంద్రప్రకాష్, గుంటుక సురేష్ బాబు, పీఆర్వోలు ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, పోతని ప్రవీణ్, పీజడ్ సీ మంచాల జగన్, కుందారపు మహేందర్, నరేందర్,గుణాకర్ రెడ్డి,పడాల నారాయణ గౌడ్,వనపర్తి చంద్రం,గుంటుక మహేష్, గాజంగి నాగభూషణం, మండలోజు రవీందర్, వేంకట్రాములు, కేజీ క్రిష్ణ, రాజేంద్రప్రసాద్, కల్లెం గంగా రెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, రాజశేఖర్, పుప్పాల ప్రభాకర్, భూంరెడ్డి, డాక్టర్ కట్కం జగదీశ్వర్ పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, అవసరమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా కోరుట్ల లయన్స్ క్లబ్ నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు.

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలను దత్తతకు తీసుకోవాలి

**కరీంనగర్, జులై 15 నినాదం:** విదేశాల నుండి సైతం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని, ఇక్కడి వారు సైతం ఈ పిల్లలను దత్తత తీసుకోవా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి దంపతులు ఐదేళ్ల లోపు చిన్నారిని దత్తత తీసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దత్తత ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తు చేసుకున్న వారితో మంగళవారం వెబినార్ లో ముఖాముఖి నిర్వహించారు. వారి కుటుంబ నేపథ్యం, వృత్తి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలసదనం నుండి యూఎస్ఏ దంపతులకు దత్తత ఇవ్వనున్న ప్రత్యేక అవసరాలు ఉన్న ఐదేళ్ల చిన్నారిని చూపించారు. ఈ దత్తతకు సంబంధించి జిల్లా కలెక్టర్ తన నివేదికను తదుపరి దత్తత ప్రక్రియ కోసం దౌత్య కార్యాలయానికి పంపనున్నారు.

## చందునాయక్ మృతిని ఖండించిన రిపబ్లికన్ పార్టీ



**కరీంనగర్, జులై 15 (నినాదం):** హైదరాబాద్: మారుతి నగర్ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చందునాయక్ ను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రోజున ఉదయం 8 గంటల సమయంలో కళ్ళల్లో కారం ఛల్లి. కాల్చి చంపడాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. నిరుపేదల కోసం. నిరంతరం పోరాటం చేసే ప్రజానాయకుని గుర్తు తెలియని వ్యక్తులు అతి దారుణంగా చంపడాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం పనిచేసే నాయకున్ని. రౌడీషీటర్లు. కొంతమంది. పథకం ప్రకారమే చందు నాయక్ ను హత్య చేరని. గిరిజన నాయకున్ని హత్య చేయడం చాలా దారుణం. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక గిరిజన నాయకుడు ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తిని ఓర్వలేక కొంతమంది ఈ హత్యకు పాల్పడ్డట్టు అక్కడ ఉన్న సంఘటనలు అనుమానాలు కలుగుతు న్నాయని. వెంటనే చందు నాయక్ ను హత్య చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని. రాష్ట్ర ఉన్న అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.

## అంగరంగవైభవంగా ఆషాడ మాస బోనాలు





**కోరుట్ల, జూలై 15:** కోరుట్ల కోటి నవదుర్గ అమ్మవారి ఆలయం నుండి ఆషాడ మాస బోనాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. కొలిచే భక్తులకు కొంగుబంగారంగా నిలిచే శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయం నుండి మంగళవారం కోరుట్ల పట్టణ ప్రధాన వీధుల గుండా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం మహిళలు నెత్తిన బోనాలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం, పద్మశాలి రాష్ట్ర, జిల్లా నాయకులు, పుర ప్రముఖులు, వ్యాపారస్తులు, మహిళలు, భక్తులు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. "ఆషాడ బోనం అమ్మకు అత్యంత ప్రియం" కాగా కోరుట్ల పట్టణ శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో భక్తుల అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. శివసత్తులు ప్రదర్శనలు, పోతురాజులు విన్యాసాలు, కళాకారులు వివిధ రూపాల్లో ప్రదర్శనలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులు నైపుణ్యత పెంచుకోవాలి

**కెవికె సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు**



జమ్మికుంట, జులై 16 (నినాదం): ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులు నైపుణ్యత పెంచుకోవాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ కే వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అజీం ప్రేమ్ జీ ఆర్థిక సహకారంతో గ్రామ నవనిర్మాణ సమితి-కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట నందు ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా రైతులకి ప్రకృతి వ్యవసాయం పట్ల నైపుణ్యత శిక్షణ, కషాయాల తయారీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్, డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ భూమిలో అధిక రసాయనాల ఎరువులు వాడటం మూలంగా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించిపోతున్నాయనీ దీని మూలంగా నేల మానవుని యొక్క ఆరోగ్యం దెబ్బతింటున్నదనీ వాతావరణం కాలుష్యం అవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకి భూమిలో ఉన్న అనేకమైన సూక్ష్మజీవులకి ఏ విధంగా మేలు చేస్తుందో వివరించారు. రసాయన ఎరువులకి బదులు ప్రకృతి వ్యవసాయంలో దొరికే ఘన ద్రవ జీవామృతాలు భూమికి ఎంతో మేలు చేస్తాయని అనేక రకాల పోషకాలు అందిస్తాయని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పాటించవలసిందిగా రైతులకి శిక్షణలో తెలియజేశారు. రానున్న రోజులలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించే విధంగా రైతన్నలు ముందుకు వచ్చే విధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో బయో రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకత ఈ బి ఆర్ సి సెంటర్లు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు.అదే విధంగా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశ్యం, రాబోయే రోజుల్లో చేసే కార్యక్రమాల గూర్చి జె. విజయ్, సేద్య విభాగ శాస్త్రవేత్త వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంటల సాగులో అనుసరించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కుమార్ కాషాయాల తయారీ గూర్చి బిఆర్సి ఇంచార్జ్ మురళీధర్ వై వెంకటేశ్వర్లు శిక్షణ కి వచ్చిన రైతులకి వారి ముందట ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, బీజమృతం, అగ్ని అస్త్రం, పుల్లటి మజ్జిగ నీమస్త్రం వంటి కషాయాలను పూర్తిస్థాయిలో తాయారు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో 180 మంది రైతులు, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ స్టాఫ్, తాపేశ్వర్, రంజిత్ వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్ ఏసీపీ కౌన్సిలింగ్



**కరీంనగర్, జులై 15 నినాదం:** ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారిపై అంబులెన్స్లను అడ్డదిడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతోందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి తెలిపారు.మంగళవారం ఆసుపత్రి రోడ్డుపై నిలిపి ఉంచిన అంబులెన్స్ డ్రైవర్లకు ఆయన స్వయంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీం, ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ యాదగిరి స్వామి మాట్లాడుతూ, అంబులెన్స్లు అత్యవసర సేవల్లో ఉంటాయని, అయితే వాటిని రహదారిపై ఇష్టానుసారంగా నిలిపి ఉంచడం వల్ల అంబులెన్స్ రాకపోకలకు మరియు సాధారణ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రయాణికులను ఎక్కించుకునేందుకు, దించేందుకు మాత్రమే రోడ్డు పక్కన ఆగాలని సూచించారు. రోడ్డుపై వరుసగా నిలపడం వల్ల ఇతర వాహనాలు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉంటుందని, దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా, అంబులెన్స్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు, అంబులెన్స్లలో అవశ్యకమైన వైద్య సామాగ్రి, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి డ్రైవ్లు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ డ్రైవ్తో అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

## కెడిసిసిబి కి ఉత్తమ బ్యాంకు అవార్డు



**కరీంనగర్, జులై 15 నినాదం న్యూస్ :** 44వ నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ పనితీరు కనబరిచిన కెడిసిసిబి ని నాబార్డ్ వారు ఉత్తమ బ్యాంకు గా గుర్తించింది. నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్లోని తెలం గాణ ప్రాంతీయ కార్యాలయంలో మంగళ వారం కెడిసిసిబి అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు, సిఈఓ సత్యనారాయణలకు వ్యవసాయ, సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవార్డు అందజేశారు.

# ప్రపంచ దేశాలలో పెరుగుతున్న భారత ప్రతిష్ట

**విద్య, వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాల్లో శరవేగంగా ముందుకు**

**ఇతర దేశాలను ఆదుకునే స్థాయిలో మన దేశం**

**ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో మనది నాలుగో స్థానం**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు**



**కోదాడ, జూలై 15(నినాదం):** భారత్ విద్య వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు... ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు..బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. ఇక రైల్వే వ్యవస్థరోల్ మోడల్ గా రూపాంతరం చెందిందని 4 వందేమాతరం రైళ్లు నడుస్తున్నాయన్నారు.... కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు.. 56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు.. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో ఉందని నాలుగుముస్లిం దేశాలలో మన ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు.. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు సబ్మెరిన్లు ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎదిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు... విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తమ పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్ధతగా పనిచేశానని.. నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు... దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం.దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు.. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు... రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిరవిల్లుతుందని.. ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు.. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని.. సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు స్పష్టీకరించాలని హితవు పలికారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, చల్లా శ్రీలత రెడ్డి, అక్కిరాజు యశ్వంత్, వెంకటరామయ్య, జుట్టు కొండ సత్యనారాయణ, నూనె సులోచన ,కనగాల నారాయణ ,నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు ,బొలిశెట్టి కృష్ణయ్య. కిట్టు. న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు ,నీల సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి ఏం సైదేశ్వర రావు.. చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**కోదాడ,జూలై 15(నినాదం):** కోదాడ నియోజకవర్గ సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావును మేళతాళాలతో స్వాగతం పలుకుతూ సంఘ బాధ్యులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు తుంగతుర్తి శేషగిరిరావు . సింగయ్య. సుబ్రహ్మణ్య శర్మ. నాగయ్య సంగమేశ్వర ప్రసాద్ విద్యాసాగర్ రావు కొమరగిరి రంగారావు కొండపల్లి వాసు మహంకాళి పండు.. నాగయ్య. సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**హుజూర్‌నగర్, జూలై 15 (నినాదం):** హుజూర్నగర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో తన నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కింద 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు చెక్కు సంబంధిత బాధితుడు వల్లబుదాసు రాజేష్ కు అందజేయడం జరిగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి దక్కుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కోడి ఉపేందర్, కోలకోడి యోహన్, ఎడవల్లి వీరబాబు, కష్టాల సైదులు, ముస్తఫా, కష్టాల దిల్, ఉద్దండు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ డమోలి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**సేవాలాల్ సేన మండల అధ్యక్షులు సందీప్ నాయక్**



**హుజూర్‌నగర్, జూలై 15 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బంజారాల ఆరాధ్య దైవమైన తీజ్ డమోలీ ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన గరిడేపల్లి మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం ప్రతి ఏటా నిర్వహించే తీజ్ డమోలి ఉత్సవాలు ఈనెల 17వ తేదీ గురువారం నాడు అంగరంగ వైభవంగా గారకుంట తండా గ్రామంలో ఉన్న గ్రామస్తులందరూ డమోలీ ఉత్సవాలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు అన్నారు గిరిజన యువతి యువకులు కలిసి గిరిజన తండాలలో పాడి పంటలు చల్లగా పండాలని పశు సంపద మంచిగా ఉండాలని గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు మంచి ఉద్యోగాలు రావాలని పెండ్లి కానీ యువతులకు మంచిగా పెళ్లిళ్లు జరగాలని ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బానోతు సైదా నాయక్ మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ బచ్చలకూరి కోటయ్య జయరాం నాయక్ బాలాజీ నాయక్ నాగేశ్వరావు నాయక్ బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా పిల్లుట్ల రఘు



**హుజూర్‌నగర్, జూలై 15 ( నినాదం ):** హుజూర్నగర్ పట్టణ కేంద్రంలోని మంగళవారం అనారోగ్యంతో మరణించినటువంటి షేక్ రసూల్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక తక్షణ సాయం కింద పదివేల ( 10000) రూపాయల నగదు అందజేసిన రఘు. మరొక అభిమాని పులి పద్మ కుటుంబానికి ఐదు వేల (5000) రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రఘు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న సమస్య వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లి చూయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు తో పాటు యువత తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి టీఎంఎస్ఎఫ్ మండల అధ్యక్ష ఎన్నిక



**హుజూర్‌నగర్, జూలై 15 (నినాదం):** గరిడేపల్లి మండల కేంద్రంలోని టీఎంఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశానుసారం గరిడేపల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన రోహిత్ ను టిఎంఎస్ఎఫ్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రణపంగా శ్రవణ్ పూలే మాదిగ టీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ మండలం లో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలపై అనునిత్యం పోరాడుతూ విద్యార్థులకు అన్యాయం జరిగిన చోట మన సంఘ నాయకులు విద్యార్థి నాయకులు పాల్గొని వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయాలని అన్నారు ప్రతి గ్రామంలో టిఎమ్ఎస్ఎఫ్ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు నూతనంగా ఎన్నికైనటువంటి టీఎంఎస్ఎఫ్ నూతన అధ్యక్షులు రోహిత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో విద్యార్థి సమస్యలపై పోరాడుతానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ప్రశంసలు అందుకున్న పీడీ



**మహాదేవపూర్ జూలై 15, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న గురుసింగ పూర్ణిమను ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశంసలతో ముంచెత్తారు. సోమవారం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జరిగిన గివ్ స్వచ్ఛంద సంస్థ షూ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న గురుసింగ పూర్ణిమను ప్రశంసలతో ముంచెత్తారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న పూర్ణిమను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మంత్రి ప్రశంసలు అందుకున్న ఫిజికల్ డైరెక్టర్ పూర్ణిమ కు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు అందించే భోజనంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి జూలై 15(నినాదం):** జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.మంగళవారం నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. తొలత జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు.అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి,డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు.

## చిన్న చిన్న పొదుపుతో మహిళల ఆర్థిక సాధికారత

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్లగొండ ప్రతినిధి జూలై 15 (నినాదం):** మహిళలు చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల , సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉద్దేశించి నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ. చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ఫాషన్ రంగంలో రాణిస్తున్న నాయిక ఫౌండర్ ఫల్గుణి నాయర్, అలాగే పిజ్జా తదితర వ్యాపారాలు ప్రారంభించిన వ్యాపారవేత్తలు ముందుగా చిన్నగా వ్యాపారాలు మొదలుపెట్టి ప్రస్తుతం కోట్లాది రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని, వీరందరినీ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని ,అంతేకాక ఎక్కువ మందికి మేలు చేయవచ్చు అని చెప్పారు .ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని, ముద్ర లోన్లు, పీఎంఈజీపి కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తులు,చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని, వ్యాపారాల నిర్వహణకు బ్యాంకులు పెట్టుబడిగా లోన్లు మంజూరు చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాక ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు ,శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**హుజూర్‌నగర్, జూలై 15 ( నినాదం):** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ బుధవారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులు కట్టా వెంకటేశ్వరరావు 60 వేల రూపాయలు,కోడిరెక్క వెంకటి 62500 రూపాయలు,కట్టా సాయి 40 వేల రూపాయలు, చిలక రాజు జానకమ్మ 25000 వేల రూపాయలు,మోక్షిత్ 27500 వందల రూపాయలు నగదు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య, మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్ధంగా ఆర్కె, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం హరిబాబు, వల్లంశెట్ల వెంకటేశ్వరరావు,సిద్ధపంగ సోమయ్య, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జానీ, పిఎసిఎస్ డైరెక్టర్ కట్ట సుధాకర్, సిద్ధపంగ సైదులు, కోడి రెక్క పవన్, సిరికొండ రామకృష్ణ, కోడి సైదులు, కందుల రవి, ఒగ్గు సైదులు, శ్రీను, కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు




**కమలాపూర్ జూలై 15 (నినాదం):** మండల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల పర్మిషన్లు రద్దు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందచేసినట్లు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ ఒక ప్రకటన లో తెలిపారు. మండల పరిధిలో ఉన్నటువంటి కేరళ మోడల్ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హైటెక్ ఇంటర్నేషనల్ స్కూల్, విశ్వభారతి, సరస్వతి శిశు మందిర్, మర్రిపెల్లిగూడెం గ్రామంలో ఉన్న శాంతినికేతన్, కాకతీయ విద్యాలయం, కన్నూర్ గ్రామములో ఉన్న ఉన్న సిద్ధార్థ హైస్కూల్, అంబాల గ్రామములో ఉన్న సిద్ధార్థ హైస్కూల్ మరియు సాకేత హైస్కూల్, శనిగరంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ తో పాటు ఇతర ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్స్, స్టేషనరీ వస్తువులు అధిక రేట్లకు అమ్ముతూ విద్యాశాఖ నిబంధనలను పాటించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చాలావరకు ప్రైవేట్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్నాయని ఆయా పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎ జిల్లా నాయకులు సంజయ్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో విద్యార్థిని ఆత్మహత్య..





**కోదాడ/నడిగూడెం,జూలై 15(నినాదం):** పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం తెల్లవారుజామున సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చోటుచేసుకుంది.పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు, వసుంధర దంపతుల కుమార్తె తనూషా మహాలక్ష్మి (14) 2022 ఆగస్టు 4వ తేదీన 7వ తరగతిలో అడ్మిషన్ పొందింది.గత మూడు సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది తనూషా ప్రస్తుత విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభమైన తర్వాత జూన్ 26న తిరిగి పాఠశాలలో చేరింది.వ్యక్తిగత కారణాలతో ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఇంటికి వెళ్లి 7న తిరిగి పాఠశాలకు వచ్చినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. గత ఆదివారం తనూజ మహాలక్ష్మిని కలిసేందుకు తల్లి వసుంధర రాగా సోమవారం తండ్రి కూడా వచ్చి వెళ్లనట్లు సిబ్బంది చెప్పారు. కాగా రాత్రి వరకు తోటి విద్యార్థినులతో కలిసి చదువుకున్న విద్యార్థిని తరగతి గదిలోని ఫ్యాన్ కి చున్నీతో ఉరివేసుకుని చనిపోవడంతో తోటి విద్యార్థులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలను సూర్యాపేట డీఈఓ అశోక్, నడిగూడెం ఎంఈఓ ఉపేందర్ రావులు సందర్శించి విద్యార్థిని మృతికి గల కారణాలను ఆరా తీశారు. విద్యార్థిని మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

**విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలి**

నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నిమ్మ తనుశ మహాలక్ష్మి మృతి పై సమగ్ర విచారణ జరపాలని పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖి డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు ఎంతో చురుకుగా ఉంటూ బాగా చదివే విద్యార్థిని తనిషా మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. చనిపోవటానికి ముందు రోజే తల్లిదండ్రులతో సంతోషంగా గడిపిన తనిషా ఆకస్మికంగా ఉరి వేసుకోవడంలో అనుమానాలు ఉన్నాయన్నారు. పోలీస్ విచారణ జరుగుతుండగా పోస్టుమార్టం రిపోర్ట్ రాకముందే విద్యార్థిని మృతి పట్ల డీఈవో కుటుంబ తగాదాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది మీడియాకు ప్రకటించడం సరైంది కాదన్నారు. ఎలాంటి కుటుంబ కలహాలు లేకున్నా డీఈవో అలా ప్రకటించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. విద్యార్థిని మృతి పట్ల తప్పుడు ప్రచారం చేసిన డీఈఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీజేపీలో చేరిన ఉద్యమకారుడు



**మహాముత్తారం, జూలై 15(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఉద్యమ కారుడు లింగమల్ల సదువలి రావు భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి సమక్షంలో మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ఆధ్వర్యంలో ఆయన బీజేపీ పార్టీలో చేరగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ స్నేహ శబరీష్**

**సిఎచ్‌సి, పీహెచ్‌సి ఎంజెపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



**కమలాపూర్ జులై 15 (నినాదం):** సామాజిక ఆరోగ్య కేంద్రం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంజేపీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కా వలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవో ను ఆదేశించారు. కమలాపూర్ లో ఏఏ రకాల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.మహాత్మజ్యోతిబాపులే బాలుర గురుకుల పాఠశాల ను తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు తరగతి గదులు తిరుగుతూ విద్య ఏవిదంగా ఉంది ఉపాధ్యాయులు ఎలా బొదిస్తున్నారు.సమస్యలు ఏమైనా ఉన్నాయా ఉన్నాయా ఎక్కడి నుండి వచ్చి చదువుకుంటున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కొన్ని తరగతుల విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేవని కొత్త రకం డెస్క్ బెంచీలు అందించాలి అని పాఠాశాల ప్రిన్సిపాల్ కోరగా తప్పంకుండా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సహాయ అధికారి రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ రవిందర్, ఉపాధ్యాయులు, తహసీల్దార్ సురేష్, మండల అభివృద్ధి అధికారి జి బాబు, విద్యాధికారి కె శ్రీదర్, ఎస్సై మదు, డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహన్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు, సిహెచ్ సి సూపరిండెంట్ నరేష్, హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, ఫార్మసిస్టులు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మీజీ మంత్రి జగదీష్ రెడ్డిపై చౌకబారు విమర్శలు సరికాదు

**ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**



**మిర్యాలగూడ జులై 15 (నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను దిగదార్చుకొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు సరి కాదని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి హితవు పలికారు. మంగళవారం సాయంత్రం పట్టణ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన తమ అధికారాలను చెప్పకుండా కేవలం సూర్యాపేట జిల్లాకు చెందిన మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పై మూడు అడుగుల వాడు, నాడు ఆయన ఆర్థిక పరిస్థితి ఏంటి.. ప్రస్తుతం ఆయన ఎంత హోదాలో ఉన్నాడు అని కించపరుచుతూ సభలో మాట్లాడడం సరికాదన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలు చేస్తున్నాయని, ఇదేదో గొప్ప విషయంగా కొన్ని కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహించి సభను ఏర్పాటు చేయడం విడ్డూరమన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా పదవి చేపట్టిన నాటినుండి ఇప్పటివరకు సుమారు రెండు లక్షల కోట్ల అప్పులను తెచ్చారని దీనికి సంబంధించి ఏదైనా ఒక అభివృద్ధి చేసిన ప్రాజెక్టు పేరు చెప్పగలరా అంటూ కోటిరెడ్డి సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులను ఎండగట్టడమే పనిగా పెట్టుకుని అందిన కాడికి అప్పులు చేస్తూ ఆయన ఆయన మంత్రివర్గం కాలం వెళ్ళ బుచ్చుతున్నారని ఎద్దేవా చేశారు. నేడు కాంగ్రెస్ కంచుకోటగా ఉమ్మడి జిల్లా అంటూ గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి 2018 లో కాంగ్రెస్ పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. రానున్న పంచాయతీ మున్సిపల్ ఎన్నికల కోసం ప్రజలను ఆకర్షించుకునేందుకే ప్రస్తుతం రైతుబంధు పథకానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, పలువురు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు ఉన్నారు.

# దొంగల బీభత్సం

**చాకచక్యంగా పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది**

**ఇద్దరికి గాయాలు**




**మంచిర్యాల ప్రతినిధి, జులై 15(నినాదం ):** దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 5 గనిలో సోమవారం రెండవ షిఫ్టులో దొంగలు గనిలోనికి చొరబడ్డారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది వారిని ప్రతిఘటించారు. దీంతో దొంగలు రాళ్లతో సిబ్బందిపై దాడి చేశారు. ఇద్దరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న ఎంటిఎఫ్, ఎసిటిసి సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పట్టుకున్న దొంగలను శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్క్రాప్,రాగి తీగలు దొంగిలించబడకుండా చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బందిని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి అభినందించారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మంచిర్యాల ప్రతినిధి, జులై 15(నినాదం):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. మంగళవారం మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయ వద్ద లక్షెట్టిపేట్ అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప మాట్లాడుతూ ఒక్కొక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సంక్షేమ పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదం ఇస్తున్న ప్రజలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**2 నెలల్లో వృద్ధాశ్రమం, షా పింగ్ కాంప్లెక్స్ పనులను పూ ర్తి చేయాలి**

**సుల్తానాబాద్‌లో పారిశుధ్య నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్**



**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో పారిశుధ్య ని ర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జి ల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం ఆయన సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హో మ్, చిల్డ్రన్ హోమ్, షాపింగ్ కాంప్లెక్సులను ప రిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాల క కార్యాల యంలో పారిశుధ్య నిర్వహణ పై సం బంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుల్తానాబాద్ లోని వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్ పెండిం గ్ పనులు వేగంగా పూర్తి చేసి 2 నె లల్లోఈ భవనాలను ప్రారంభించాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. ఈ భవనాలలో వృద్ధుల కు పిల్లలకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను సైతం 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖఅధికారులనుఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రాధాన్యత కల్పించాలని,రోడ్ల పై చెత్త, ప్లాస్టిక్ ఉం డకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధు లు నియంత్రణకుచర్యలుతీసుకోవాలని అన్నారు. వన మహోత్సవంహ కార్యక్రమం కింద సుల్తానా బాద్ మున్సిపాలిటీలో గుంతల తవ్వకం పనులు పూర్తి చేసి నాటికి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆ దేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, ఈఈ పంచాయ తీరాజ్ గిరిష్ బాబు,మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసిగా పోటీలో ఉంటా ఆశీర్వదించండి

**-మాజీ మండలసర్పంచుల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్**



**సుల్తానాబాద్, జూలై 15(నినాదం):** సుల్తానాబాద్ మండల జడ్పీటీసీగాపోటీలో ఉంటానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని గర్రెపల్లి సర్పం చ్,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ కోరారు. సుల్తానా బాద్ మండలం రేగడి మద్దికుంట, అల్లీపూర్ గ్రా మాలలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజ లు చేసిన అనంతరం గీత కార్మికులతోకలిసి మాట్లాడారు, తనకు అవకాశం ఇచ్చి ఆదరించాలని కోరడంతో సానుకూలంగా స్పందించారు. రిజర్వే షన్ అనుకూలిస్తే, జనరల్ లోనైనా జడ్పిటిసి గా పోటీ లో ఉంటానని ,పార్టీల ను ముఖ్యం కాకుం డా వ్యక్తులను చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉం దని, ప్రజలకు జవాబుదారితనంగా పనిచేసే వారి ని ఆశీర్వదించి, చట్టసభలకు పంపిస్తే మండలం లో ఉన్న సమస్యలను తీర్చేందుకు తన వంతు కృ షి ఎప్పు డూ అందుబాటులో ఉంటానని చెప్పా రు.వారితో పాటు పలు గ్రామాల్లో ముఖ్య నాయ కులు కలిసి తన కు మద్దతుగా నిలవాలని కోరా రు. వారు సైతం సానుకూలంగా స్పందించారు. గ ర్రెపల్లి సర్పంచ్ గా గ్రామానికి ఎనలేని సేవ చేశానని,పలుగ్రామాలకు సామాజిక సేవలు చేయడం తో పాటు ఆలయాలకు విరాళాలు అందజేశానని చెప్పారు. విద్యా వై ద్యంతోపాటు పలు ప్రభుత్వ కార్యా లయాలలో పనులు జరిగేలా తన వంతు ప్రయత్నం ఉంటుందని వివరించారు. అన్ని వర్గా ల అభివృద్ధి తోపాటు రహదారుల నిర్మాణం చే సి అభివృద్ధిలో తన వంతు ప్రయత్నంలో ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట గీత కార్మి కులు సంఘ నాయకులు పాల్గొ న్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి

**ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**

**సింగరేణి ఆధ్వర్యంలో నాలుగు లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే**




**గోదావరిఖని జులై 15 (నినాదం):** సింగరేణి ఆధ్వర్యంలో నాలుగు లక్షల మొక్కలను నాటుతున్నాము ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ప్రతి తి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని తగ్గించాలని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిగిన సింగరేణి వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, సింగరేణి జీఎం లలిత్ కుమార్, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో నాలుగు లక్షల మొక్కలను ఈ ప్రాంతంలో నాటి వాటిని సంరక్షించాలన్నారు. తద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. అంతే కాకుండా ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. నగర సుందరీకరణ లో భాగంగా ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్స్, పారిశుధ్యం పై అధికారులు దృష్టి సారించారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కోటి రూపాయల విలువ చేసే మొక్కలను నగరంలోని డివైడర్స్ మధ్య నాటుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న సొసైటీ నూతన సభ్యత్వాలు ఆమోదించాలి

**మత్స్యశాఖ కమిషనర్‌ను కలిసిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి**



**మంథని టౌన్ జులై 15 (నినాదం ):** హైదరాబాద్ లోని ఫిషరీస్ కార్యాలయంలో తెలంగాణ మత్స్యశాఖ కమిషనర్ నిఖిల ను మంగళవారం మత్స్యశాఖ పెద్దపల్లి జిల్లా డైరెక్టర్, మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల పలు సమస్యలను మత్స్యశాఖ కమిషనర్ కు వివరించారు. ఈ క్రమంలో మంథని ( కే - 8 ) సొసైటీకి సంబంధించిన నూతన సభ్యత్వాలు గత 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, ఆ నూతన సభ్యత్వాలను త్వరగా ఆమోదించవలసిందిగా కమిషనర్ ను కోరారు. అలాగే మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలకు బదులు నగదు పంపిణీ జరిగేలా చేసి, పలు మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించి, అండగా ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల సభను జయప్రదం చేయాలి

**పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**

**హాజరవుతున్న మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు**



**సుల్తానాబాద్, జూలై 15:** బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి సంబరాల సభను విజయ వంతం చేయాలని పెద్దపల్లి గ్రంథాల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు ఆధ్వర్యంలో నిర్వహించే ఇందిరా మహిళ శక్తి సంబరాల సభను సక్సెస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మం త్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వ రరా వు హాజరవుతారని, జిల్లా ప్రజా ప్రతినిధులు, నా యకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ప్రభుత్వ కాలేజీలకు కనీస సౌకర్యాలను పట్టించుకోరా..?

**బీజేపీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్**



**మంథని టౌన్ జులై 15 (నినాదం):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో పట్టణ బీజేపీ నేతలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కాలేజీ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అసంపూర్తిగా నిర్మించిన ప్రహరీ గోడ, కృంగిపోతున్న క్లాస్ రూమ్ ఫ్లోర్లు, నాణ్యతలేని ఎలక్ట్రిసిటీ వైరింగ్ కన్స్ట్రక్షన్, రోజువారి మరుగుదొడ్లు శుభ్రం చేసే స్కావెంజర్స్ లేకపోవడం, కాలేజీ ఆవరణలో తుమ్మ చెట్లు పెరిగి ఒక అడవిని తలపిస్తున్న దృశ్యం అతిపెద్ద సమస్యఅనిపేర్కొన్నారు. పందులకు, దోమలకు, పాములకు నిలయాలుగా. ఇక్కడ పరిసరాలు ఉన్నాయని బీజేపీ నేతలు ఆరోపించారు. ఇలాంటి వాతావరణంలో ప్రభుత్వఅధికారులు, నాయకులు తమ పిల్లల్ని చదివిస్తారా అని ప్రశ్నించారు. పేద పిల్లలు చదివే ప్రభుత్వ కాలేజీల్లో కనీస సౌకర్యాలను ప్రభుత్వం చూసుకోదా..అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు యంత్రాంగం ఏం పని చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు. మంథని మున్సిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఆ తుమ్మ చెట్లను తొలగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 4 వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 1 ర్యాంక్ లు ఈ కాలేజీ విద్యార్థినీలు సాధించారని, అలాంటి విద్యార్థినుల కోసం అధ్యాపకులు అంతలా కృషి చేస్తున్నారని ప్రభుత్వం మాత్రం ఆ కాలేజీని పీడిస్తున్న సమస్యలను పెడచెవినపెడుతూ,కాలయాపన చేస్తుండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి బాధ్యత రాహిత్యానికి నిలువెత్తు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు, నాయకులు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నుంచి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యా పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థి, విద్యార్థినులతో మంథనిలో మహాధర్నాకుపిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సామల అశోక్, ఎడ్ల సాగర్, పట్టణ కార్యదర్శి పార్వతీ విష్ణు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈసంపల్లి కొమురయ్య, పట్టణ మైనారిటీ మోర్చా అధ్యక్షుడు ఎండి శరీఫోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్



గోదావరిఖనిజులై 15 (నినాదం): ఎన్టీపీసీ కృష్ణ నగర్ లో మహిళలు ఏర్పాటుచేసిన ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, సామాజిక సేవాకురాలు మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాంప్రదాయ బద్ధంగా, స్త్రీల ఆరాధనకు సంబంధించిన ఈ గోరింటాకు వేడుకలో మహిళలతో కలిసి మనాలి ఠాకూర్ పండుగను జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరితో వారు స్నేహపూర్వ కంగా మమేకమై, వారి ఆనందాన్ని పంచుకు న్నారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాల్లో ఆషాఢ మాసానికి ఒక విశేష స్థానం ఉంది. ఈ మాసంలో జరుపుకునే గోరింటాకు వేడుకలు మహిళల ఐక్యత, శ్రేయస్సు, సౌభాగ్యానికి నిదర్శ నంగా నిలుస్తాయి. ఇటువంటి ఆత్మీయ కార్యక్రమాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను” అని పేర్కొన్నారు. అలాగే రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ ప్రతి మహిళ సాధికార తకు, అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తున్నారనీ, వారి మార్గదర్శనంలో మహిళలకు మరింత మద్దతుగా నిలుస్తామని మనాలి ఠాకూర్ తెలిపారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్**



**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలమాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వేగోళం శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం పూసాల శ్రీ అభయాంజనేయ స్వామి దేవ స్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనం తరం సారయ్య గౌడ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ మాట్లాడు తూ, సారయ్య గౌడ్ మరిన్ని ఉన్నతమైన పదవు లు అధిరోహించాలని వారు ఆయురారోగ్యాలతో ఉండా లని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి దేవేందర్ గౌడ్ పొన్నం వెంకటేష్ గౌడ్, సారయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.

## లయన్స్ క్లబ్ సేవాభావం.. అందరికీ కంటి వైద్య పరీక్షలు




**కోరుట్ల, జూలై 15:** అందరికీ కంటి వైద్య పరీక్షలు లయన్స్ క్లబ్ లక్ష్యంగా సేవాభావంతో పని చేయడం అభినందనీయం అని వక్తలు కొనియా డారు. మంగళవారం కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించా రు. ఈ శిబిరంలో 224 మందికి కంటి పరీక్షలు చేసి ఇందులో 54 మందికి మోతె బిందు సమస్యతో బాధపడుతిన్నట్లు గుర్తించి ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్ లో తరలించారు. ప్రతీ ఒక్కరికి రూ. 20,000 వేల విలువైన సర్జరీలు నిర్వహించేందుకు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అన్ని రకాల సౌకర్యాల ఏర్పాట్లు చేశారు. శస్త్ర చికిత్స అనంతరం ఈ నెల 17న తిరిగి కోరుట్లకు భద్రతగా చేర్చనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్ , లయన్ గుంటుక చంద్రప్రకాష్, గుంటుక సురేష్ బాబు, పీఆర్వోలు ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, పోతని ప్రవీణ్, పీజడ్ సీ మంచాల జగన్, కుందారపు మహేంధర్, నరేందర్,గుణాకర్ రెడ్డి,పడాల నారాయణ గౌడ్,వనపర్తి చంద్రం,గుంటుక మహేష్, గాజంగి నాగభూషణం, మండలోజు రవీంధర్, వేంకట్రా ములు, కేజీ క్రిష్ణ, రాజేంద్రప్రసాద్, కల్లెం గంగా రెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, రాజశేఖర్, పుప్పాల ప్రభాకర్, భూంరెడ్డి, డాక్టర్ కట్కం జగదీశ్వర్ పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, అవసరమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా కోరుట్ల లయన్స్ క్లబ్ నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబుని సన్మానించిన పెండ్యాల

**-జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్**



**గోదావరిఖని జులై 15 (నినాదం):** 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో క్యాబినెట్లో తీర్మానం చేసి ఆర్డినెన్స్ జారీ చేసిన నేపథ్యంలో, ఎన్నికల సమయంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా ఉండి రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న బీసీల అందరికీ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశం రావాలంటే, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉంటేనే సాధ్యమవుతుందని నమ్మిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు, దుద్దిల్ల శ్రీధర్ బాబు 42 శాతం రిజర్వేషన్ తీసుకురావడానికి క్రియాశీలకంగా వ్యవహరించిన నేపథ్యంలో, హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పెద్దపల్లి జిల్లా బీసీ సెల్ పక్షానకాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## చైతన్య విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్, జూలై 15(నినాదం):** శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ అభినందనీయం అ ని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నా రు. ఇటీవల అమెరికాలో నాసా అంతర్జాతీ య స్థాయిలో ఎన్ ఎస్ ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 20 25 లో స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు విజయ ప్రభంజనంసృష్టించారు. ప్రతిభను చాటిన విద్యార్థు ల అభినందన సభకు మున్సిపల్ కమిషనర్ తి ప్పరాజు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, విద్యా ర్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాల విద్యా ర్థులు పాల్గొన్నారు దానిలో భారత్ కు మొత్తం 60 బహుమ తులు లభించగా అందులో 30 వరకు శ్రీ చైతన్య విద్యార్థులు సొంతం చేసుకోవడం అభి నందనీయం అని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ప్రత్యేక బహుమతి పొందినశ్రీ చైతన్య విద్యార్థులు విందుమ హాలక్ష్మి,హర్షిని,నాగచైతన్య ,వర్షిత్ ,ని హాల్ సాత్విక్ ప్రత్యేకమైన అభినందలు తెలుపు తూ వారికి నాసా సర్టిఫికెట్ , మెమొంటోళ్లను అం దించారు.

# దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు



**మంథని జూలై 15(నినాదం):** ఒక వ్యక్తి దగ్గర డబ్బు దొంగిలించిన దొంగను ఇరవై నాలుగు గంటల్లో పట్టుకొని అరెస్ట్ చేశారు. మంథని ఎస్ ఐ రమేష్ కథనం ప్రకారం మల్లె పెల్లి గ్రామానికి చెందిన విజ్జగిరి బానయ్య సోమవారం బ్యాంకులో 50వేల రూపాయలను తీసుకొని పని నిమిత్తం కరీంనగర్ కు వెళ్లడానికి మంథని బస్టాండ్ లో బస్సు ఎక్కి కూర్చున్నాడు. ఆ తర్వాత కండక్టర్ టికెట్ డబ్బులు అడగగానే తన ప్యాంటు జేబులో ఉన్న డబ్బులు తీసి ఇద్దామని చూసేసరికి తన జేబులో ఉన్న డబ్బులు 50 వేల రూపాయలు కనిపించలేదు. తను బస్సు ఎక్కే సమయంలో చాలామంది గుంపులుగా ఉన్నారని ఆ సమయంలో ఎవరో తన డబ్బులను దొంగిలించారని ఫిర్యాదు ఇవ్వగా దానిపై విచారణ చేసి దొంగతనానికి పాల్పడిన కోట రాజయ్యను మంగళవారం అరెస్ట్ చేసినట్టు ఎస్ ఐ తెలిపారు. అతని నుండి 29,500 స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనాన్ని అతి తొందరగా చేదించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు శివకుమార్, ఆదేష్ లను ఎస్ఐ రమేష్ , సిఐ రాజు అభినందించారు.

# అక్రమ నిర్మాణాలకు పాల్పడలేదు



**మంథని జూలై 15( నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి మా ఉమ్మడి కుటుంబానికి చెందిన ఇంటిలో ఎటువంటి అక్రమ నిర్మాణం చేపట్టలేదని, రాజకీయంగా ఎదగడం ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మంథని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య వెల్లడించారు. మంగళవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాజకీయంగా నేను ఎదగడం ఇష్టం లేక నా పైన అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మా తల్లి తండ్రులకు మేము ఆరుగురం సంతానమని, ఆ ఇంటి పై నా ఒక్కడికే ఇలాంటి యాజమాన్యం హక్కు లేదని ఆయన తెలిపారు. మా తల్లిదండ్రులు మరణాంతరం ఆ ఇంటిలో ఎవరు ఉండడం లేదని, డ్రైనేజీ పునరుద్ధరణ లో భాగంగా మున్సిపల్ వారు ప్రహరీ కూడా కూల్చి వేయడం జరిగిందని, పునరుద్ధరణ పనులు అనంతరం ప్రహరీ కూడా నిర్మాణం చేపడతామనీ కాంట్రాక్టర్ మాట ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదని ఆయన తెలిపారు. మా ఉమ్మడి కుటుంబానికి చెందిన ఆ ఇంటిలో మా అన్నదమ్ముల అందరికీ హక్కు ఉందని, ఎలాంటి అక్రమ నిర్మాణం చేపట్టకపోయినప్పటికీ కావాలనే అసత్యపు ఆరోపణలు చేస్తూ, నా రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపడానికి నన్ను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని ఆయన వాపోయారు.

# రాష్ట్రానికి ఎరువుల ప్రత్యేక కోటా కేటాయించారు


**ఎంపీ వంశీకృష్ణ**



**చెన్నూరు జూలై 15 (నినాదం):** రామగుండం ఫర్టిలైజర్ సంస్థపై కేంద్రం ఎరువుల శాఖ కార్యదర్శి రాజత్ మిశ్రా న్యూఢిల్లీలో కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలంగాణకు 2.7 లక్షల టన్నుల ఎరువుల హామీ తెలంగాణ కు సరైన ఎరువుల సరఫరా లోపిస్తున్న అంశంపై, నేడు కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రాజత్ మిశ్రా ని న్యూఢిల్లీలో కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలకంగా చర్చించారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ అనుకున్న ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోవడం వల్ల, రాష్ట్ర రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు. యూరియా, డీఏపీ వంటి ముఖ్య ఎరువుల కొరత వల్ల సీజనల్ పంటల ఉత్పత్తిపై తీవ్రమైన ప్రభావం పడుతోందని గుర్తుచేశారు ఈ సందర్భంగా ఎంపీ రాష్ట్రానికి ప్రత్యేక కోటా కేటాయింపు లాజిస్టిక్స్ సమస్యలు తక్షణ పరిష్కారం రామగుండం ప్లాంటు సామర్థ్యాన్ని పెంపుదల ప్రైవేట్ ఎరువు విక్రయదారుల నియంత్రణ తదితర అంశాలను అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. కార్యదర్శి రాజత్ మిశ్రా గారు ఈ సమస్యలను సానుకూలంగా తీసుకొని స్పందించారు గత ఖరీఫ్, రబీ సీజన్లలో జరిగిన లోటును ఈ సీజన్‌లో పూర్తిగా భర్తీ చేస్తామనిలిలి, లిలితెలంగాణకు మొత్తం 2.7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులులిలి సరఫరా చేస్తామన్న హామీ ఇచ్చారు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తా ఎంపీ వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ రామగుండం వంటి జాతీయ స్థాయి ఎరువుల ప్లాంట్ తెలంగాణలో ఉన్నా, అక్కడి రైతులకు సరైన ఎరువులు దక్కకపోవడం అన్యాయమని కేంద్రానికి తెలియజేశాను. ఈ వ్యవహారంలో పాలసీ స్థాయిలో మార్పులు అవసరం. నా పోరాటం ఒక్క పార్టీ కోసం కాదు, రైతు కోసం. ఎరువుల కొరత వల్ల ఒక్కరైనా రైతు నష్టపోవద్దని నేను నిరంతరం కృషి చేస్తున్నాను. ప్రతి బస్తా ఎరువుకూ మా పోరాటం కొనసాగుతుంది రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, కేంద్రం నుంచి సహకారం అందుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైతే పార్లమెంటు ఆందోళనలకు సైతం వెనుకాడమని హెచ్చరించారు.

## పార్టీ కార్యాలయమా..
## గ్రామపంచాయతీ భవనమా..

**తొలగించని పార్టీ బ్యానర్**



**మిర్యాలగూడ జులై 15 ( నినాదం) :** ఇటీవల కాలంలో మంత్రులతో మాడుగులపల్లి మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించడం జరిగింది. భవనం ప్రారంభోత్సవం చేయడం కూడా జరిగింది కానీ గ్రామ పంచాయతీ కార్యాలయం పై అధికార పార్టీ నాయకులకు ఫ్లెక్సీలు అలానే వెలుగుతున్నాయి గ్రామంలో యువత మేధావి వర్గం ఇది గ్రామపంచాయతీ భవనమా లేక కాంగ్రెస్ పార్టీ కార్యాలయమా తెలియక ప్రజలు అయోమ యంలో ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ జెండాలు బ్యానర్లు కట్టకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ అధికార పార్టీ వాళ్లు గ్రామపంచాయతీకి బ్యానర్లు కట్ట డంతో ఇప్పటికైనా జిల్లా అధికారులు పంచాయతీ కార్య దర్శి పై స్థానిక ఎంపీడీవో పై చర్యలు తీసుకొని గ్రామపం చాయతీ పై ఉన్న అధికార పార్టీ ఫ్లెక్సీలను తొలగించాలని అన్నారు. ఇలాగే ఉంచితే పై అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ప్రతి ఒక్క అధికారి విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రభుత్వ సిబ్బందికి తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు**

**క్యాంటీన్‌లో టీ తాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూలై15(నినాదం):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయా లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం, భోజన శాల, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి, టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్, టాయిలెట్స్, క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి, సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నాయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






77వ బోనాల సందర్భంగా హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో సోమవారం సాయంత్రం రుద్ర త్రిశతి హెూమం, బిల్వా ర్చనలో పూజలు ఆలయ కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.పి. క్రాంతి కుమార్, వి.సునీల్ కుమార్ కుటుంబ సభ్యులు నిర్వహించా రు. ఆలయ పూజారి రవి నారాయణ ఆధ్వర్యంలో పూజలుజరిగాయి.

మహేశ్వరం జులై 15 (నినాదం)

## కులమతాలకు అతీతంగా ముందుకు సాగుతేనే
# రాజకీయ మనుగడ సాధ్యం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత మున్నూరు కాపులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు. మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. ఇందులో భాగంగా టిఎస్పీ పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు గాలి అనిల్ కుమార్. మీసాల చంద్రయ్య, తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్, డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా

## తెలంగాణ యూనివర్సిటీలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం) :** ఈనెల 18న డిచ్ పల్లిలో చేపట్టనున్న తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ విచ్చేస్తున్న సందర్భంగా యూనివర్సిటీలో భద్రతా ఏర్పాట్లను సిపి సాయి చైతన్య పర్యవేక్షించారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీలో రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లను వర్సిటీ వైస్ ఛాన్సలర్ తో కలిసి పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. అనంతరం డిచపల్లి 7వ బెటాలియన్ లో గెస్ట్ హౌస్ లోని బందొబస్ట్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరితో, 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణల, అసిస్టెంట్ కమాండెంట్ కె.పి. సత్యనారాయణ, డిచ్పల్లి సిఐ వినోద్, ఎస్సై షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్
# పౌరాణిక చిత్రం

**ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ**



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంచింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు. త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయని నాగవంశీ చెప్పారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేక పోతున్నాయని బాధ పడుతున్నట్లు చెప్పారు.

## జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు




మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ - టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్ రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది. ఇది సమాజంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, చట్ట వ్యవస్థపైనా ఓ బలమైన సందేశం ఇస్తుందని అర్థమవుతోంది. ఈ చిత్రంలో దివ్య పిల్లై, శృతి రామచంద్రన్, అస్కర్ అలీ, మాధవ్ సురేష్ గోపి, బైజు సంతోష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కాస్మోస్ ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై జె. ఫణీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.

## కుబేరనుంచి శంకరా సాంగ్ విడుదల




జూన్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చి, ప్రేక్షకాదరణ పొందిన సినిమాల్లో 'కుబేర' ఒకటి. నాగార్జున , ధనుష్ , రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ నెల 18 నుంచి ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర బృందం ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్‌లు ఇస్తోంది. ఈ సినిమాలోని సాంగ్స్ ఫుల్ వీడియోలను రిలీజ్ చేస్తోంది. 'నాది నాది నాదే ఈ లోకమంతా' వీడియో సోమవారం విడుదల కాగా.. 'శంకరా' వీడియో సాంగ్ మంగళవారం విడుదలైంది.

## చిత్ర పరిశ్రమపై సెటైరికల్ మూవీ ఫంకీ




విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబోతున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నామని నాగవంశీ తెలిపాడు. ఫంకీలో ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నారు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## హరిహరవీరమల్లు పార్-2 పవర్‌ఫుల్
# ప్రమోషన్లలో నిధి అగర్వాల్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాల నుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741